మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 46 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada

మంగళవారం 30 ఏప్రిల్ 2024

## బాలుడిపై వీధి కుక్కల దాడి

- తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు - ముసారాంబాగ్‌లో చోటు చేసుకున్న ఘటన
- జీహెచ్ఎంసీ అధికారులపై స్థానికులు ఆగ్రహం



హైదరాబాద్ (ప్రజా మంటలు): వీధి కుక్కల దాడిలో 4ఏళ్ల బాలుడు తీవ్రంగా గాయపడిన సంఘటన ముసారాంబాగ్, లక్ష్మీనగర్ కాలనీలో శని వారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత బాలుడి తల్లి దండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. నంతపురం జిల్లా కదిరి మండలం, వీరేపల్లిపేట గ్రామానికి చెందిన సాయి కుమార్, అలేఖ్య దంపతులకు ఇద్దరు కుమారులు. ఉపాధి కోసం నగరానికి మిగతా 2లో..

## మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

**గత గ్యారెంటీలకే దిక్కులేదు**

**కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు**

**కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్**

బెంగళూరు, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు. కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో మిగతా 2లో..

# మోదీ తాటాకు చప్పుళ్లకు భయపడం

- ఎన్నికలప్పుడు బెదిరింపులు సహజమయ్యాయి
- మొన్న ఈడీ,సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు
- నేడు పోలీసులతో నోటీసులు
- ఢిల్లీ పోలీసుల సమన్లపై రేవంత్ స్పందన

హైదరాబాద్ (ప్రజా మంటలు): ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మిగతా 2లో..



## మోడీ ఏలుబడిలో దేశం శక్తిమంతం

**కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం**

**భద్రాచలం ప్రారంలో జెపి నడ్డా**

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): మోదీ పాలనలోనే భారత్ శక్తి వంతంగా ఉంటుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం తప్పదన్నారు. గిరిజనుల అభివృద్ధి వికాసం మోదీ పాలన లోనే జరుగుతుందన్నారు. కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహి రంగ సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామునికి సాష్టాంగ నమస్కారం తెలిపారు. బీఆర్ఎస్ పాలన లో అవినీతి పెచ్చుమీరిందన్నారు. మిగతా 2లో..

## నేడు టెన్త్ ఫలితాలు విడుదల

- ఉదయం 11గంటలకు ప్రకటన



హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 30న మంగళవారం విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన మిగతా 2లో..

## వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా!

- సందేశ్‌ఖాలీ సీబీఐ దర్యాప్తుపై స్టే కోరిన మమత ప్రభుత్వం
- తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు
- టీచర్ల నియామకంపై హైకోర్టు ఉత్తర్వులపై స్టే
- బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలిం చింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన మిగతా 2లో..

## ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

**నిరంతర ప్రజాసేవే లక్ష్యం**

**ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో మిగతా 2లో..

## ఎన్నికల తర్వాత రాష్ట్రంలో అనిశ్చితి

- ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి - బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఎక్కడ చూసినా వరికోతలు.. - కాంగ్రెస్ పాలనలో పరిపాటిగా కరెంటు కోతలు
- ముఖ్యమంత్రి మాట్లాడుతున్న భాష సరికాదు - ఖమ్మం కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్



ఖమ్మం (ప్రజా మంటలు): 'అబద్ధాలు, మోసం చేసే వ్యక్తులు ఎంతో కాలం ఉండలేరు. వాళ్లు వాళ్లే చెప్పుకుంటున్నరు. బీజేపోళ్లు స్టేట్‌మెంట్లు ఇస్తున్నరు. పార్లమెంట్ ఎన్నికలు అయిన తెల్లారే రేవంత్‌రెడ్డి మా బీజేపీలోకి జంప్‌కొడుతడని చెబుతున్నరు. ఎవడు ఎందులోకి జంప్‌కొడుతడో.. ఎవడు ఎందులో ఉంటడో.. ఏం జరుగుతుందో తెలియనటువంటి అనిశ్చిత పరిస్థితి. ఒక్కనాడు కూడా దాన్ని ముఖ్యమంత్రి దాన్ని ఖండిస్తలేడలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారుఖమ్మం జిల్లా కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మిటింగ్‌లో మాట్లాడుతూ.. వాళ్లకు అభివృద్ధిపై దృష్టి లేదు. ప్రజల సంక్షేమం లేదు. నాగార్జున సాగర్‌లో 495 అడుగుల్లో నీరున్నా కూడా ఆ నాడు నేను పంటలకు నీళ్లు ఇప్పించినా ఖమ్మం, నల్లగొండ జిల్లాకు.ఒక్కసారి కూడా పంటలు ఎండనివ్వలేదు. పాలేరు ఎప్పుడూ మత్తడి దుంకే పరిస్థితి ఉండేది. ఇవాళ 510 అడుగులున్నా.. నేను హెచ్చరించినా పంటలు ఎండబెట్టారే తప్పా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఉపేందర్‌రెడ్డి చెబుతున్నడు సార్ మా నేలకొండపల్లి మండలంలో పంటలు బాగా ఎండిపోయినయ్ అని చెబుతున్నడు. నాకు ఆశ్చర్యమేసింది. భక్త రామదాసుకు ఏమంది? బ్రహ్మాండంగా ప్రాజెక్టు కట్టినం కదా? అంటే.. అనేక రకాలు బాధలు సర్. పాలేరు ఎండబెట్టినరు. కరెంటు కూడా సరిగా ఇయ్యలేదు. చాలా పంటలు ఎండిపోయినయ్ అని చెబుతున్నరు. రైతుబంధు అందరికీ రాలేదా? మరి యుద్ధం చేద్దామా? పోరాడుతామా?' అని ప్రశ్నించగా.. పోరాడుదామని జనం నినదించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా వరికోతలు ఉండేవని.. ఇవాళ తెలంగాణలో ఎక్కడ చూసినా కరెంటు కోతలేనని.. ఇది జరుగుతున్న చరిత్ర అంటూ కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. 'ఎక్కడికి పోయింది కరెంటు. తొమ్మిది సంవత్సరాలు రెప్పపాటు పోకుండా అందిన కరెంటు ఎక్కడికి పోయింది? కరెంటు కోతలు ఉన్నయా? నేను మహబూబ్‌నగర్‌లో మాజీ శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో రెండుసార్లు కరెంటుపోయింది అని చెప్పిన. నన్ను ఇబ్బందిపెట్టాలని తీసేసారా? వాళ్ల అసమర్థతనా పోయింది.. పోయిందని ట్విట్లర్‌లో పెట్టాను' అని తెలిపారు.'నేను పెట్టిన పోస్టును చూసి ఈ జిల్లాలో ఉన్న ఉప ముఖ్యమంత్రి, కరెంటు మంత్రి భట్టి విక్రమార్క.. భట్టి విక్రమార్క కాదు వట్టి విక్రమార్క. ఆయన ఏం స్టేట్‌మెంట్ ఇస్తడు. కేసీఆర్ అబద్ధాలకోరు. అబద్ధం చెప్పుతున్నడని చెప్పిండు. ఇప్పుడు నా దగ్గర ఉన్నది కాగితం. నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో అక్కడ చీఫ్ వార్డెన్ గారు ఓ సర్క్యులర్ జారీ చేశారు. కరెంటు, నీటి కొరత మిగతా 2లో..



## ఆరో విడతకు నోటిఫికేషన్

- 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరోవిడత లోక్ సభ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. మిగతా 2లో..


## సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

**మే1 విచారణకు రావాలని ఆదేశాలు**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. మిగతా 2లో..



## ప్రజా నాడి






## బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్ కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి

హైదరాబాద్ (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీప్‌దాస్ మున్షి నాయకత్వంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎప్పటి నుంచో నలుగుతున్న విషయానికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్‌లో ఉంటున్న గుత్తా ఫ్యామిలీ ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ గుత్తా ఫ్యామిలీ కనీసం మిగతా 2లో..



## ఆరని యుద్ధ జ్వాలలు

- రఫాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- 15 మంది మృతి, పలువురికి గాయాలు

రఫా (ప్రజా మంటలు): గతేడాది అక్టోబర్ లో మొదలైన ఇజ్రాయెల్ - హమాస్ మధ్య యుద్ధం ఆగడం లేదు. తాజాగా.. ఇజ్రాయెల్ వైమానిక దళాలు గాజాలోని రఫా నగరంలో మూడు ఇళ్లపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 13 మంది మరణించగా.. కొందరు గాయపడినట్లు అక్కడి వైద్యులు వెల్లడించారు. హమాస్ మాత్రం ఈ దాడుల్లో 15మంది మరణించినట్లు మీడియాకు తెలిపింది. ఇజ్రాయెల్ జరిపే దాడుల నుంచి తప్పించుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు రఫాలో తలదాచుకుంటున్నారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణకు సంబంధించి ఈజిప్ట్ ఆతిథ్యం ఇచ్చిన మిగతా 2లో..

## ఎసిబి కి చిక్కిన హెడ్ కానిస్టేబుల్ మనోహర్

- దుబాయ్ నుండి ఎసిబి డిజి కి పిర్యాదు
- రూ. 5000 లంచంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ మనోహర్



జగిత్యాల (ప్రజా మంటలు): జగిత్యాలలో బీర్పూర్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్ సోమవారం ఏసీబీ కి రెడ్ హాండెడ్ గా పట్టుబడ్డారు. దుబాయ్ లో ఉన్న ఫిర్యాదు దారుడు తిరుపతి ఎసిబి డీజీ కి మెయిల్ ద్వారా పిర్యాదు చేశారు.జిల్లా కేంద్రం లోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## మోదీ తాటాకు చప్పుళ్లకు భయపడం

ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

## నేడు టెన్త్ ఫలితాలు విడుదల

విడుదల చేశారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఎస్సిఇఆర్టి కాంప్లెక్స్, గోదావరి ఆడిటోరియలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు మొత్తం 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలురు 2,57,952 మంది; బాలికలు 2,50,433 మంది ఉన్నారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచనున్నారు.

### ఆరో విడతకు నోటిఫికేషన్

ఈ విడతలో బిహార్, హర్యానా, జార?ండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 6 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు మే 6వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. మే 7న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు మే 9తో ముగుస్తుంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకూ 7 దశల్లో జరిగే ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడుతాయి. ఇప్పటికి 2 దశల్లో లోక్ సభ, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరగగా.. 62 శాతంకు పైగా ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశ ఎన్నికలు జరిగాయి.

### మోడీ ఏలుబడిలో దేశం శక్తిమంతం

ప్రస్తుత కాంగ్రెస్ పాలన అసమర్థ పాలన అని జేపీ నడ్డా విమర్శించారు. ఇండియా కూటమిపై జేపీ నడ్డా తీవ్ర విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ.. లాలు ప్రసాద్ యాదవ్.. డీఎంకే పార్టీలు అవినీతిలో కూరుకు పోయాయన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభ కోణాల పార్టీ అని.. కుటుంబ పార్టీ అని విమర్శించారు. జన ప్రభంజనం చూస్తే ఖమ్మం గెలిచి తీరుతామన్నారు. అత్యంత కీలకమైన ఎన్నికల సమయం లో దేశ సమగ్రత కోరే ఒకే ఒక్క పార్టీ బీజేపీఅని అన్నారు. మోదీ సెక్యులర్ నేత అని.. ఆయన నాయకత్వంలో పని చేసే అవకాశం వినోద్ రావు, సీతారాం నాయక్‌లకు కల్పించాలని జేపీ నడ్డా అన్నారు. రామాలయ నిర్మాణం చేపట్టిన ఘనత, జమ్మూ కశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపిన నేత మోదీయేనన్నారు. దేశంలో 2జి తరహా అవినీతికి అడ్డుకట్ట వేసి, గత 10 సంవత్సరాల్లో అభివృద్ధికి బాటలు వేసిన సమర్థ నాయకుడు మోదీ అని జేపీ నడ్డా కొనియాడారు.

## ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ.కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఏలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు.

తన దృఢ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వింతగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

### మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

సీఎం పాల్గొని ప్రసంగిం చారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. 1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు.

ఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారన్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

### వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా!

పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది' అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది. ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది. రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

**టీచర్ల నియామకంపై హైకోర్టు ఉత్తర్వులపై స్టే**

టీచర్ల నియామకాలకు సంబంధించిన కేసులో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఊరట లభించింది. 24 వేల టీచర్ల నియామకాన్ని పూర్తిగా రద్దు చేసి, సీబీఐ విచారణ చేపట్టాలని కోల్‌కతా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును టీఎంసీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో సోమవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. ఈ కేసులో పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు చెందిన ప్రభుత్వ అధికారులపై లోతుగా దర్యాప్తు చేయాలన్న సీబీఐకి ఇచ్చిన ఆదేశాలపై తాజాగా స్టే విధించింది. 2016 నాటి టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఇటీవల కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. అప్పటి మొత్తం రిక్రూట్‌మెంట్‌ను రద్దు చేయాలని... ఇప్పటివరకు టీచర్లు తీసుకున్న జీతాలను వడ్డీతో సహా చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఇక ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను మరింత దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. కోల్‌కత హైకోర్టు తీర్పుపై దీదీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో తాజాగా సీబీఐ దర్యాప్తుపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ కేసుపై సుప్రీం కోర్టు తదుపరి విచారణను మే 6 తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే ఈ వ్యవహారంలో సీబీఐ మాజీ విద్యాశాఖ మంత్రి పార్థా చటర్జీ, పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌లోని పలువురు అధికారులను సీబీఐ అరెస్ట్ చేయటం గమనార్హం.

## ఎన్నికల తర్వాత రాష్ట్రంలో అనిశ్చితి

ఉంది హాస్టల్ మూసివేస్తున్నాం.. ఇంటికిపోండని చెప్పి ఇచ్చిండు. దాన్ని నేను మళ్లీ ఇవాళ ట్విట్టర్‌లో పెట్టిన. అయ్యా భట్టి విక్రమార్క ఇది చూడండి. మీ ఘనత ఎంతో ఉందో.. ఎక్కడో మహబూబ్‌నగర్, ఖమ్మం కాదు.. ఉస్మానియా యూనివర్సిటీకే నీళ్లు ఇచ్చే దిక్కులేదని పెట్టిన. ఏం చేశారో తెలుసా? చీఫ్ వార్డెన్ ఎవరైతో ఉన్నరో ఆయనకు నిన్ను ఎందుకు సస్పెండ్ చేయవద్దు అని నోటీస్ ఇచ్చారు. మీరు సస్పెండ్ చేస్తరు కదా? కానీ కోతలు నిజమే కదా? బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఎక్కడ చూసినా వరికోతలు.. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలు. ఇది జరుగుతున్న చరిత్ర' విమర్శలు గుప్పించారు.'ఇవాళ ఉన్న ముఖ్యమంత్రి ఏం చెప్పిండు. కేసీఆర్ ఒక లక్ష మాఫీ చేసిండు. మీరు ఉరకండి రూ.2లక్షల రుణం తెచ్చుకోండి. డిసెంబర్ 9నాడు 10.30 గంటలకు మాఫీ చేస్తా అని చెప్పిండు. రుణమాఫీ అయ్యిందా? కాకపోంగ ఏమవుతున్నది. భద్రాద్రి రామయ్యపై ఒట్టు. బాసర సరస్వతిపై ఒట్టు. యాదగిరి నర్సన్నమీద ఒట్టు. ఎన్ని ఒట్లు పెట్టుకుంటవ్ ముఖ్యమంత్రి ? ఎవరు నమ్ముతరు. ఆగస్టు 15లోపలో రుణమాఫీ చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలి.. నేను రాజీనామా ఇస్తున్నా అని రాజీనామా ఇచ్చిండు. కానీ, ముఖ్యమంత్రి పోలేదు. తోకముడిచిండు. అబద్ధాలు మాట్లాడి.. అడ్డగోలు హామీలు ఇచ్చి.. ప్రజలను బురిడీలు కొట్టించి గద్దెకు వచ్చిన ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. రూ.2500 ప్రతి మహిళకు ఇస్తామన్నరు. ఎవరికైనా వచ్చిందా? వచ్చే ఆశ కూడా ఉన్నదా? ఇన్ని అబద్ధాలా? ఇన్ని రకాలుగా మోసం జరుగుతుంది' అన్నారు.

**ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా..?**

'శాసనసభలో, బయట బీఆర్ఎస్ ప్రశ్నిస్తే ఏం మాట్లాడుతున్నరు. నేను జానారెడ్డిని కాదు.. నేను ఫలానా కాదు.. కేసీఆర్ నీ గుడ్లుపీకి గోలీలు ఆడుకుంటా? నిన్ను పండపెట్టి తొక్కుతా? నిన్ను చర్లపల్లి జైలులో వేస్తా? నీ పేగులు తీసి మెడలో వేసుకుంటా? ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా? దయచేసి ఆలోచన చేయాలి. 15 సంవత్సరాలు అన్నం తిన్నమో అటుకులు బుక్కినమో ఈ తెలంగాణ చెరను విడిపించడానికి అనేక పోరాటాలు చేసి.. అనేక లాఠీ దెబ్బలు తిని.. జైలులకు పోయినం. ఇప్పటికీ నాపై రైల్వే కేసున్నది. కోర్టు రమ్మని నోటీసులు ఇస్తున్నది. తెలంగాణ సాధించిన వ్యక్తిని పట్టుకొని.. ధీమాగా ఉన్న రాష్ట్రంగా తయారు చేసిన ముఖ్యమంత్రిని పట్టుకొని నిన్ను జైలులో వేస్తా.. పండపెట్టి తొక్కుతా? ఇదా భాషా? జైలులో వేస్తా అంటే కేసీఆర్ భయపడుతడా? జైలులకు తోకమట్టకు నేను భయపడుతనా? జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా?' అని ప్రశ్నించారు.

### బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్: కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి

లోక్‌సభ ఎన్నికల్లోనైనా టికెట్ వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లెక్కలు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని నేరుగా అధినాయకత్వానికి చెప్పేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. చివరకు కాంగ్రెస్ పార్టీలే చేరిపోయారు.

### ఆరని యుద్ధ జ్వాలలు

హమాస్ నాయకులతో చర్చలు జరిగే అవకాశం ఉన్న సమయంలో ఈ బాంబు దాడి జరిగింది. హమాస్ ను నిర్మూలించేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో ఇప్పటి వరకూ 34 వేలమందికి పైగా పాలస్తీనా పౌరులు మరణించారు. వీరిలో 70 శాతం మంది వృద్ధులు, పౌరులతో పాటు 90 మందికి పైగా జర్నలిస్టులు ఉన్నారు. ఉన్నారు. 23 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఖలీల్ అల్-హయా నేతృత్వంలోని హమాస్ అధికారులు కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చిస్తారని, ఇందులో ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నాయని హమాస్ అధికారులు చెబుతున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డుప్రమాదం

**- ఆగిఉన్న కారును ఢీ కొట్టిన్న లారీ - 10 మంది మృతి, 23 మందికి గాయాలు**

బెమెతర (ప్రజా మంటలు): ఛత్తీస్ గఢ్ లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బెమెతర హైవేపై ఆగిఉన్న కారును ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా.. 10 మంది మరణించారు. మరో 23 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. క్షతగాత్రులను రాయ్ పూర్ ఎయిమ్స్ కు తరలించి చికిత్స చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రులంతా తిరయ్య గ్రామంలో జరిగిన ఒక ఫ్యామిలీ ఫంక్షన్ కు వెళ్లొస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు. హైవేపై ఆగిఉన్న కారును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. కర్ణాటకలో జరిగిన రథం ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. విజయపుర జిల్లాలో లచ్యన గ్రామంలో ఆదివారం ఓ ఆలయం వద్ద రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఉత్సవంలో ఇద్దరు వ్యక్తులు రథ చక్రాల కిందపడి మరణించారు. మృతులు బందు కటకదొండ (35), సోబు షిండే (55)గా గుర్తించారు. గ్రామంలోని ఆరాధ్యదైవం శ్రీ సిద్దలింగ మహారాజుకు చెందిన రథాన్ని తిలకించేం దుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. తొక్కిసలాట జరగడంతో కొందరు రథచక్రాల కింద నలిగిపోయారు. ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలవ్వగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

### బాలుడిపై వీధి కుక్కల దాడి

వచ్చి ముసారాంబాగ్?లోని లక్ష్మీనగర్ కాలనీ శ్రీనిధి నిలయంలో వాచ్ మెన్ గా పనిచేస్తున్నారు. తమ కొడుకు ఉజ్వల్ కుమార్ (4) శనివారం రాత్రి అపార్ట్?మెంట్ గేటును పట్టుకుని ఆడుకుంటున్నాడు. బాలుడిపై ఐదు వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయని చెబుతున్నారు. ఒక కుక్క బాలుడి ముఖంపై దాడి చేయగా, మరో కుక్క కాలు పట్టుకుని బయటికి లాకెళ్లేందుకు ప్రయత్నించింది. భయాందోళనకు గురైన బాలుడు బిగ్గరగా ఏడ్చాడు. దీంతో తల్లి అలేఖ్య ఇంట్లో నుంచి పరిగెత్తుకుని వచ్చి వీధి కుక్కలను తరిమేసింది. అప్పటికే బాలుడి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తల్లిదండ్రులు బాలుడిని నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గాయాలను పరీక్షించి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలపడంతో ఇంటికి తీసుకు వచ్చారు. వీధి కుక్కల సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదంటున్నారు స్థానికులు.

## రాజకీయాల కోసం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు

**- అమలు చేసేందుకు కాంగ్రెస్ సన్నాహాలు**

**- కర్ణాటకను ట్యాంకర్ హబ్‌గా మార్చారు - మోదీ ధ్వజం**

బాగల్‌కోట్ (ప్రజా మంటలు): ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలుచేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపిస్తూనే అలా జరగనివ్వనని ఉద్ఘాటించారు. ఎస్సీ/ఎస్టీ, ఓబీసీలు భాజపా వైపు ఉన్నందున మైనార్టీలను బుజ్జగించాలని హస్తం పార్టీ చూస్తోందన్నారు. కర్ణాటకలోని బాగల్‌కోట్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన.. స్థానిక అధికార ప్రభుత్వం స్వల్ప కాలంలోనే రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని విమర్శించారు."కర్ణాటకలో వెనకబడిన వర్గాల హక్కులను కాలరాసి రాజ్యాంగాన్ని మార్చే ప్రచారాన్ని కాంగ్రెస్ ప్రారంభించింది. మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు రాజ్యాంగం అంగీకరించదు. కానీ, కర్ణాటక ప్రభుత్వం మాత్రం ఓబీసీ రిజర్వేషన్లలో కొంత భాగాన్ని ముస్లింలకు కేటాయించింది. ఈతరహా రిజర్వేషన్ల కల్పనకు చట్టం తీసుకువస్తామని గతంలో పేర్కొన్న కాంగ్రెస్.. ఈసారి మ్యానిఫెస్టోలోనూ అటువంటి సంకేతాలే ఇస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏదేమైనా ఆ పార్టీ ప్రయత్నాలను ఫలించనివ్వనన్నారు. మీ హక్కులు, రిజర్వేషన్లు కాపాడేందుకు ఎంతవరకైనా వెళ్తానని.. దళితులు, ఆదివాసీ, ఓబీసీలకు ఇదే నా గ్యారంటీ అని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్వల్ప కాలంలోనే రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం చట్టసభ సభ్యులకు సమయానికి నిధులు అందే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్.. 'ప్రభుత్వాన్ని' నడపటం లేదని, వసూల్ గ్యాంగ్‌ను నడుపుతోందని ఆరోపించారు. కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలివ్వలేని రోజులు ఎంతో దూరంలో లేవన్నారు.

## సమస్యలపై తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

**- ఓయూ హాస్టల్ నీటి కొరతపై 'ఎక్స్'(ట్విట్టర్)లో కేసీఆర్ ట్విట్**

హైదరాబాద్ (ప్రజా మంటలు):

తెలంగాణలో ఎండలు దంచికొడుతుంటే.. కరెంట్ కోతలు, నీటి కష్టాలతో జనం అల్లాడిపోతున్నారు. ఇప్పటికే.. రాష్ట్రవ్యాప్తంగా సాగు నీటి కొరతతో పంటలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కారు. ఇప్పుడు తాగు నీటి కొరత కూడా ఏర్పడటంతో తాగేందుకు నీళ్లు లేక జనాలు అల్లాడి పోతున్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో ఈ నీటి కొరత.. తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఈ నీటి కష్టాలు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చేరటంతో విద్యార్థులు ఆందోళనకు దిగి.. యాజమన్యంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అయితే.. వెయ్యి మంది వరకు ఉన్న హాస్టల్‌కు కేవలం ఒక్క ట్యాంకర్ తీసుకొచ్చి చేతులు దులుపుకుందామనుకుంటే.. విద్యార్థులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన చేయగా.. మొత్తానికే చేతులెత్తేశారు. నీళ్లు లేని కారణంగా.. మే 1వ తేదీ నుంచి హాస్టళ్లు, మెస్సులు మూసేయాలని ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు ఇప్పుడు రాష్ట్రంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఈ నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూడా.. ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి సరఫరాపై గత 4 నెలలుగా తెలంగాణ ప్రజలను సీఎం, డిప్యూటీ సీఎం తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యుత్, తాగు, సాగునీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవమన్నారు. ఎక్కడా విద్యుత్ కోతలు, నీటి కొరత లేదంటూ ప్రభుత్వం చెప్తున్న మాటలు పూర్తిగా అబద్ధమని.. అందుకు ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులే నిదర్శనమన్నారు. ఈ మేరకు కేసీఆర్ ట్వీట్ చేశారు. ట్వీట్‌తో పాటు.. యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసుతో పాటు ఆందోళన చేస్తున్న విద్యార్థుల వీడియోను కూడా కేసీఆర్ షేర్ చేసుకున్నారు.

## ఓటమి భయంతోనే కుట్రలు

**- అందుకే 'రిజర్వేషన్ల రద్దు'రాగం ఎత్తుకున్నారు**

**- బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మాయమాటలు నమ్మకండి**

**- 400 సీట్లలో బీజేపీ విజయం సాధిండమే లక్ష్యం**

**- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్ (ప్రజా మంటలు): లోక్ సభ ఎన్నికల వేళ ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు బిజెపిని నిలువరించే ఆలోచనతో జతకట్టార్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తోడుగా ఎంఐఎం పార్టీ కుమ్మక్కై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు తీసేస్తారని, హైదరాబాద్?ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారం చేస్తూ తలాతోక లేకుండా వ్యవహరిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో కిందస్థాయి నాయకులెవ్వరూ వారి మాటలను నమ్మడం లేదని చెప్పారు. హైదరాబాద్?లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మజ్లిస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఓల్డ్ సిటీలో ఓవైసీని గెలిపించాలని పార్టీ హైకమాండ్ నుంచి ఆదేశాలొచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ బహిరంగంగా చెప్పారన్నారు. తెలంగాణలో అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సైలంట్?గా కనపడుతున్నాయన్నారు. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తమని అన్ని వర్గాల ప్రజలకు అర్థమైనట్లు తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. దేశంలో నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా.. నీతి, నిజాయితీతో నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలన అందిస్తోందని కొనియాడారు. నరేంద్ర మోదీ అన్ని వర్గాల ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లలో విజయం సాధించేలా ముందుకెళ్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ చివరి శ్వాస వరకు పేద ప్రజలకు రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, పేదలకు మరింత మేలు జరగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ కూడా మరింత స్పష్టంగా చెప్పారు. ఆ విషయాన్ని భారతీయ జనతా పార్టీ తరపున పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. తన మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మకూడదని కోరుతున్నానన్నారు.

### ఎసిబి కి చిక్కిన హెడ్ కానిస్టేబుల్ మనోహర్

- **దుబాయ్ నుండి ఎసిబి డిజి కి పిర్యాదు**
- **రూ. 5000 లంచంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ మనోహర్**

రూ. 5000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు హెడ్ కానిస్టేబుల్ మనోహర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పోలీస్ స్టేషన్ లో కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ నాన్ బె లేబుల్ వారెంట్ జారి అయిన కేసు లో పెర్కపల్లి గ్రామానికి చెందిన తిరుపతిని అరెస్ట్ చేయకుండా ఉండేందుకు అతని మామ గంగాధర్ వద్ద రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ రమణ మూర్తి, సి.ఐ. కృష్ణ కుమార్ లు తెలిపారు.

# అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు

## ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

## ఇరుపార్టీలు ప్రజల్లో భయందోళనలను స్రష్టిస్తున్నారు

## ఎంపీ బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజామంటలు):



కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను స్రష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్పూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?"అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. "నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా%ా% నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ%ా% అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్దమా?.."అంటూ సవాల్ విసిరారు.ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండిసంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా సంజయ్ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే%ా తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే%ా% నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసి అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా. త్వరలోనే ప్రజల ముందు పెడ తా. నేను మా అయ్య పేరు చెప్పుకుని రాలే. 1994లోనే అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా గెలిచిన. ఆ తరువాత కూడా మళ్లీ డైటరెక్టర్ గా గెలిచిన. 2005 నుండి రెండు సార్లు కార్పొరేటర్ గా పోటీ చేసిన గెలిచిన. 2014, 18లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన. 2019లో ఎంపీగా పోటీ చేసి 89 వేలకుపైగా మెజారిటీతో గెలిచిన. బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదు%ా అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన. రుణమాఫీ ఇయ్యకుంటే, వడ్లు కొనకపోతే రైతుల పక్షాన పోరాడిన నిరుద్యోగులకు ఉద్యోగాలియ్యకుండా రోడ్డునపడేస్తే వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. 317 జీవో సవరించాలని ఉద్యోగులు రోడ్డున పడితే వాళ్ల పక్షా ధర్నాలు చేసి జైలుకు పోయిన. ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడిన. మీ ద్రుష్టిలో ఇవన్నీ గాలి తిరుగుళ్లా? ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రశ్నించిన వాళ్లను రాచిరంపాన పెట్టి మీరు మాత్రం విదేశాలకు వెళ్లి వేల కోట్లు దాచి పెట్టుకోవడమే మీ ద్రుష్టిలో మంచి తిరుగుళ్లా?.. సిగ్గుండాలే. జనం గద్దె దించి మీ కుటుంబాన్ని ఛీ కొట్టినా ఇంకా బుద్దిరాలే. జూన్ 4 తరువాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నరు. అప్పుడైనా మీకు బుద్ధి రావాలని కోరుకుంటున్నా..' అని బండి సంజయ్ అన్నారు.

# బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

## ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి

ఎల్కతుర్తి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కొరకై ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి (మాదిగ) ముఖ్య అతిథిగా విచ్చేసి మందకృష్ణ ఆదేశాల మేరకు ఈ రాష్ట్రంలో దేశంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాదిగలను అణిచివేస్తూ మాదిగల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎస్సీ వర్గీకరణ చేస్తామని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మాటకు లోబడి బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి (మాదిగ) భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్క సునీల్ (మాదిగ) మేకల రవీందర్ (మాదిగ) అంబాల సంపత్ (మాదిగ )ఎమ్మార్పీఎస్ సీనియర్ కళాకారుడు వరికిల్ల సదానందం (మాదిగ) వరికిల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పలు వార్డులలో ప్రచారం నిర్వహించిన

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):

భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని స్థానిక 2, 17, 18వ వార్డులలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, ఉపాధ్యక్షులు పవన్ సింగ్, గాదాసు రాజేందర్, కాశెట్టి తిరుపతి, ఊటూరి సునంద, పుష్ప రెడ్డి, మధురిమ, ఉమారాణి, భారతపు లింగారెడ్డి మరియు పట్టణ పదాధికారులు మహిళా మోర్చా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విలేకరుల సమావేశంలో

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి కామెంట్స్

వేలేరు ఏప్రిల్ 29 (ప్రజామంటలు):

హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకతీయ యూనివర్సిటీలో బావ ప్రకటన స్వేచ్చను భంగపరిచే విధంగా ఘటన జరిగింది. కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. దేశంలో నిరంకుశ పాలన జరుగుతుంది దానికి నాయకత్వం మోడీ చేస్తున్నాడు.బిజెపి దూకుడు నడ్డుకోవాలన్నా మోడీ నిరంకుశపాలను అంత మదించాలంటే కాంగ్రెస్ పార్టీతోటే సాధ్యం. నిన్న కేసీఆర్ రోడ్ షోలో కడియం శ్రీహరి టార్గెట్ చేసి మాట్లాడాడు. కడియం శ్రీహరి మోసగాడు అంటూ వ్యాఖ్యలు చేసాడువరంగల్ ప్రజలను తెలంగాణ ప్రజలను మోసం చేసింది కేసీఆర్. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా పని చేసిన ప్రతి ఒక్కరిపై భూకబ్జాల కేసులున్నాయి అవినీతి కేసులు ఉన్నాయి ఓన్ టాపింగ్ కేసులు ఉన్నాయి
వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేసింది కేసీఆర్. మూడు నెలల్లో ఏదో అద్భుతం జరుగుతుందని కేసీఆర్ అంటున్నాడు. పార్లమెంటే ఎన్నికల తర్వాత ఒక్క సీటు కూడా గెలవకుండా కేసీఆర్ పార్టీ మూతపడబోతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి మధ్య పోటీ ఉంటది. బిఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయింది. కెసిఆర్ నాపై విమర్శలు చేయడం మానుకొని పార్టీని కాపాడుకునే పని చేయాలి.

లిక్కర్ స్కామ్ లో కవిత మీద కరెక్ట్ ఆధారాలు ఉన్నాయి కాబట్టి జైల్లో పెట్టారు. మహిళల్లో అన్ని రంగాల్లో ముందుండాలి కానీ లిక్కర్లాంటి దుష్ప్రభాలకు దూరంగా ఉండాలి. కవిత వల్ల కేజ్రీవాల్ ఆగమయ్యాడు. కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి అభ్యర్థిగా పెట్టాడు. రాజయ్యను ప్రత్యేకంగా నన్ను తిట్టడానికి జీతానికి పెట్టుకున్నాడు కేసీఆర్. రాజయ్యకు ఎంపీ టికెట్ ఇస్తే 10 ఓట్లు అన్నా పడేవి. నాకు శత్రువైన రాజయ్య లాంటి వాడికి ఇస్తేనే ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ బతికేది. కేసీఆర్ బిజెపిని గెలిపించినందుకే డమ్మీ అభ్యర్థిని పెట్టాడు అని అన్నారు.



# ఇదో మాఫియాల ప్రభుత్వం

## తెల్లం సమక్షంలోనూ ఇసుక మాఫియా - ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపణ

ఏలూరు,ఏప్రిల్29 (ప్రజామంటలు):

ఏపీలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా అరాచకాలు ఎక్కువైపోతున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజుపై షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. బాలరాజు కనుసన్నల్లో ఇసుక మాఫియా జరుగుతోందని విమర్శించారు. గంజాయి, డ్రగ్స్ కంటైనర్లో వస్తున్నాయని మండిపడ్డారు. ఏపీకి జగన్ తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నిచారు. ఈ పదేళ్లలో పట్టుమని పది పరిశ్రమలన్న రాష్ట్రానికి వచ్చాయా అని నిలదీశారు. మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయా...? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు సింగపూర్ చేస్తానన్నారని.. కానీ అమరావతి కాస్త భ్రమరావతి అయిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి ఒక రాజధాని సరిపోలేదని.. మూడు రాజధానులు కావాలన్నారని.. చివరకు ఏపీకి గుండు సున్నానే మిగిల్చారని షర్మిల ఎద్దేవా చేశారు.

# సచివాలయ ఉద్యోగులకు అప్పనంగా భూమి

## స్టే విధించిన సుప్రీం కోర్టు

అమరావతి,ఏప్రిల్29(ప్రజామంటలు):

ఏపీ సెక్రటేరియేట్ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. సెక్రటేరియేట్ ఉద్యోగులకు అనుకూలంగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. 155 ఎకరాలను రూ.3 కోట్ల నామమాత్రం ధరకు తెలంగాణ ప్రభుత్వం కట్టబెట్టింది. హైకోర్టులో సెక్రటేరియేట్ ఉద్యోగులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. రూ. 1500కోట్ల విలువైన భూమిని తక్కువ ధరకు ఇవ్వడంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంలో పిటీషనర్ సవాల్ చేశారు. హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ

## పలు చోట్ల రెబల్ అభ్యర్థుల పోటీ: ఫలించని బుజ్జగింపులు

అమరావతి,ఏప్రిల్29(ప్రజామంటలు):

ఆంధ్రప్రదేశ్ లో లోక్ సభ, అసెంబ్లీ, తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహారణ గడవు ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 175 శాసనసభ నియోజకవర్గాలకు మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు గానూ 625 నామినేషన్లు నమోదయ్యాయి. కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థులు, రెబెల్స్ నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. చివరి క్షణంలో టిక్కెట్ మార్చడంతో రెబల్ గా నామినేషన్ వేసిన మడకశిర టీడీపీ నేత సునీల్ కుమార్ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అలాగే మాడుగుల నుంచి చివరి క్షణంలో బండారు సత్యనారాయణమూర్తిని ఖరారు చేయడంతో మొదట అభ్యర్థిగా ఖరారు చేసిన పైలా ప్రసాద్ కూడా నామినేషన్ ఉపసంహరించుకున్నారు. నూజివీడు టీడీపీ రెబల్ అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కూడా పోటీ నుంచి విరమించుకుని టీడీపీలో చేరిపోయారు. కొన్ని చోట్ల టీడీపీ రెబల్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. విజయనగరం నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే మీసాల గీత బరిలో ఉన్నారు. పలుమార్లు ఆమెతో సంప్రదింపులు జరిపినా ఆమె రెబల్ గా పోటీ చేయడానికే మొగ్గు చూపారు. ఆమెకు గాజు గ్లాస్ గుర్తు ను కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక వైసీపీలోనూ కొన్ని చోట్ల రెబల్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మీద .. ఆముదాల వలస కీలక నేత సువ్వారి గాంధీ నామినేషన్ వేసి బరిలో ఉన్నారు. ఆయన పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. అత్యధిక స్థానాల్లో ముఖాముఖి పోరు జరిగే అవకాశం ఉంది. వైసీపీ, టీడీపీ కూటమి అభ్యర్థులు కొన్ని చోట్ల కాంగ్రెస్ తరపున బలమైన అభ్యర్థులు ఉన్నారు. గత ఎన్నికల్లో త్రిముఖ పోరు జరిగిదం?. జనసేన పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసింది. కానీ ఈ సారి టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అంత బలంగా లేకపోవడం వల్ల.. అతి కొద్ది నియోజకవర్గాల్లోనే రేసులో ఉండే అవకాశం ఉంది. మిగతా అన్ని చోట్ల ముఖాముఖి పోరు జరగనుంది. 21 చోట్ల జనసేన, పది చోట్ల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులు బ రిలో ఉన్నారు. 144 చోట్ల టీడీపీ అభ్యర్థులు రంగంలో నిలిచారు. పార్లమెంట్ సీట్లకు పెద్దగా డిమాండ్ లేకపోవడంతో రెబల్స్ గా ఎక్కడా ఎవరూ బరిలోకి దిగలేదు.

# హైదరాబాద్‌లో పలు హోటళ్లపై

## ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో విస్తుపోయే నిజాలు

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజామంటలు):

హైదరాబాద్‌లోని పలు హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని జీవీకే వన్ మాల్ ఫుడ్ కోర్టును టాస్క్‌ఫోర్స్ టీం రైడ్స్ చేసింది. పరిశుభ్రత పాటించని హోటల్ యాజమాన్యాన్ని హెచ్చరించింది. ఆహా దక్షిణ్, సిజ్లింగ్ జో, ఖాన్‌సాబ్ రెస్టారెంట్లు ఫుడ్ స్టోర్, క్వాలిటీ, నీట్ నెస్ విషయాల్లో ఈ÷ాంఎ గైడ్ లైన్స్ ఉల్లంఘిస్తున్నాయని గుర్తించింది. ఆ మూడు హోటల్స్‌కు నోటీసులు ఇచ్చారు. అదేవిధంగా కేఎఫ్‌సీ వాడిన ఆయిల్ ను మళ్లీ తిరిగి వాడుతుందని తేలింది. అందులో కచ్చితమైన లాగ్ లను కూడా మెయిన్ టేన్ చేయడం లేదని ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఎక్స్ లో తెలిపింది. స్టార్‌బక్స్, హార్డ్ రాక్ కేఫ్ లు కూడా ఈ÷ాంఎ రూల్స్ బ్రేక్ చేశాయని అధికారులు వెల్లడించారు. శుభ్రతా, నాణ్యత విషయాల్లో రూల్స్ పాటించని హోటల్స్, రెస్టారెంట్లకు నోటీసులు పంపారు.

# కాళేశ్వరంలో హరీష్‌కు జైలు తప్పదు

## అప్పుడు రాజీనామా అవసరం రాదు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విమర్శలు

భువనగిరి,ఏప్రిల్29 (ప్రజామంటలు):



కాళేశ్వరం కేసులో హరీశ్రావు జైలుకెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అక్రమాలతో అడ్డంగా దోచుకున్నందుకు లెక్కలు చెప్పాల్సిందేనని అన్నారు. కాళేశ్వరం యావత్తూ అక్రమ కట్టడమేనని అన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని చేర్యాలలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ కోసం హరీశ్ రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, జైలుకు వెళ్లిన తరువాత రాజీనామా చేసినా ఒక్కటే చేయకపోయినా ఒక్కటేనని అన్నారు. పది ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని, కోర్టు ద్వారా దేశంలోనే ప్రతి ష్టాత్మక తీర్పు రాబోతుందన్నారు. ఆరు నెలల్లో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరు జైలుకు పోవడం ఖాయమని, కోర్టు ద్వారానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దవుతాయని చెప్పారు. ఎంపీ ఎన్నికల తర్వాత బీజేపీలోకి హరీశ్ పోతాడన్నారు. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ శకం ముగిసిపోతుందన్నారు. బీఆర్ఎస్ లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ మిగులుతారన్నారు. కవిత తిహార్ జైలుకు పోయినా ఏం మొఖం పెట్టుకుని బస్సు యాత్ర పేరుతో కేసీఆర్ తిరుగుతున్నారని ÷ర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడికి భువనగిరి టికెట్ ఇచ్చి తనకు అగ్ని పరీక్ష పెట్టాడన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి, 2026 లో డీ లిమిటేషన్ లో నియోజక వర్గాన్ని చేస్తామని ప్రకటించారు.

# ప్రజల భూములను కొట్టేసే కుట్రలు: లోకేశ్

అమరావతి,ఏప్రిల్29 (ప్రజామంటలు):

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ప్రజల భూములు కొట్టేసే నల్ల చట్టమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దుయ్యబట్టారు. ఈ చట్టంతో ఆస్తి ప్రజలదా? జగన్, భారతి రెడ్డిలకు చెందుతుందా?అని నిలదీశారు. జగన్ బొమ్మతో సర్వే రాళ్లు, ఆస్తి పట్టాపై జగన్ ఫొటో ఉండటం వెనక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. తాజా చట్టంతో ఆస్తి ఒరిజినల్ డాక్యుమెంట్లు జగన్ దగ్గర ఉంటాయని ధ్వజమెత్తారు. ' మీ బిడ్డను' అని జగన్ ఊరూరా తిరిగినప్పుడే అనుమానం వచ్చిందన్నారు. ఇకపై జనం భూమి జగన్‌ది, జనం ఆస్తి జగన్ సొంతమని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చేసరికి అర్థమైందని ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఎన్నికల వేళ అమిత్ షా ప్రసంగంపై ఫేక్ వీడియో

## ఎడిట్ చేసి ప్రసారం..సోషల్ మీడియాలో షేక్

న్యూఢిల్లీ,ఏప్రిల్29 (ప్రజామంటలు):

ఎన్నికల వేళ కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంబంధించిన ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో కలకలం సృష్టిస్తున్నాయి. ఈ ఫేక్ వీడియోలపై ఢిల్లీ పోలీసులు స్పందించారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తాజాగా వెల్లడించారు.
అమిత్ షా ఇటీవలే తెలంగాణలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని కొందరు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.తెలంగాణలో ముస్లింలకు రాజ్యాంగ విరుద్ధమైన రిజర్వేషన్లను తొలగించాలని మాత్రమే అమిత్ షా మాట్లాడారని స్పష్టం చేసింది. పూర్తిగా ఎడిట్ చేసిన వీడియోను వ్యాప్తి చేస్తున్నారని, ఇది పెద్ద ఎత్తున హింసకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. మరోవైపు సోషల్ మీడియాలో వైరలవుతున్న షా ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# నాలుగు నెలలుగా ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

## ఓయూ హాస్టల్ నీటి కొరతపై కెసిఆర్ ట్వీట్

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజామంటలు):

తెలంగాణలో ఎండలు దంచికొడుతుంటే.. కరెంట్ కోతలు, నీటి కష్టాలతో జనం అల్లాడిపోతున్నారు. ఇప్పటికే.. రాష్ట్రవ్యాప్తంగా సాగు నీటి కొరతతో పంటలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కారు. ఇప్పుడు తాగు నీటి కొరత కూడా ఏర్పడటంతో తాగేందుకు నీళ్లు లేక జనాలు అల్లాడి పోతున్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో ఈ నీటి కొరత.. తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఈ నీటి కష్టాలు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చేరటంతో విద్యార్థులు ఆందోళనకు దిగి.. యాజమన్యంపై ఒత్తిడి తీసుకొచ్చారు. అయితే.. వెయ్యి మంది వరకు ఉన్న హాస్టల్‌కు కేవలం ఒక్క ట్యాంకర్ తీసుకొచ్చి చేతులు దులుపుకుందామనుకుంటే.. విద్యార్థులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన చేయగా.. మొత్తానికే చేతులెత్తేశారు. నీళ్లు లేని కారణంగా.. మే 1వ తేదీ నుంచి హాస్టళ్లు, మెస్సులు మూసేయాలని ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు ఇప్పుడు రాష్ట్రంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఈ నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూడా.. ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి సరఫరాపై గత 4 నెలలుగా తెలంగాణ ప్రజలను సీఎం, డిప్యూటీ సీఎం తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యుత్, తాగు, సాగునీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవమన్నారు. ఎక్కడా విద్యుత్ కోతలు, నీటి కొరత లేదంటూ ప్రభుత్వం చెప్తున్న మాటలు పూర్తిగా అబద్ధమని.. అందుకు ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులే నిదర్శనమన్నారు. ఈ మేరకు కేసీఆర్ ట్వీట్ చేశారు. ట్వీట్‌తో పాటు.. యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసుతో పాటు ఆందోళన చేస్తున్న విద్యార్థుల వీడియోను కూడా కేసీఆర్ షేర్ చేసుకున్నారు.

# కెటిఆర్ అక్రమాస్తుల చిట్టా బయటపెడతా: బండి సంజయ్ హెచ్చరిక

కరీంనగర్,ఏప్రిల్29 (ప్రజామంటలు):

తెలంగాణ లోక్ సభ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది.. రాజకీయ నేతల మధ్య మాటల తుటాలు బలంగా పేలుతున్నాయి. ఒకరిని మించి ఒకరు అన్నట్టుగా విమర్శల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుపై.. కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలోనే కేటీఆర్ బండారమంతా బయటపెడతానని బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ అక్రమాస్తుల చిట్టా మొత్తం తన దగ్గర ఉందని.. వాటికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయంటూ బాంబు పేల్చారు. కేటీఆర్ అక్రమ ఆస్తులపై కచ్చితంగా విచారణ జరుపుతామని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.ఇక.. జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా తీసేసి.. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే కుట్ర జరుగుతుందని కేటీఆర్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# ఏకంగా 6 ఉద్యోగాలకు ఎంపికైన 'బెత్తెపు సంజయ్'

## సరస్వతి పుత్రునికి అభినందనల వెల్లువ

జగిత్యాల ఏప్రిల్ 28 ( ప్రజామంటలు):



జగిత్యాల జిల్లాకు చెందిన సరస్వతి పుత్రుడు 6 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ కు చెందిన బెత్తెపు సంజయ్ చిన్నప్పటినుండి విద్యపై మక్కువ పెంచుకుని ఉన్నత చదువులపై దృష్టి పెడుతూనే అందివచ్చిన అవకాశాలను వధులుకోకుండా రాత్రి0భవళ్ళు చదివాడు. పేద కుటంబంలో లక్ష్మి, మల్లయ్య పుత్రునిగా సంజయ్ జన్మించి ఇటీవల కష్టపడి చదివి 6 ప్రభుత్వ ఉద్యోగాలకు

ఎంపికయ్యాడు. రైల్వే, ఆబ్కారీ శాఖ, టిఎస్ పిఎస్ సి, టౌన్ ప్లానింగ్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. సంజయ్ ను ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, జగిత్యాల సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్న0 కిషన్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్, పొన్నం లావణ్య, తదితరులు అభినందించారు.

# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ హండ్ బాల్ పోటీలకు ఎస్ కెఎన్ఆర్ కళాశాల విద్యార్థి చింత మధు

జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజామంటలు):

ఈ నెల 23 తేదీన జరిగిన హాండ్ బాల్ ఇంటర్ కాలేజి సెలక్షన్స్ కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగాయి, ఈ సెలక్షన్లలో జగిత్యాల జిల్లా ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన బిఏ సెకండ్ ఇయర్ విద్యార్థి చింత మధు శాతవాహన యూనివర్సిటీ తరపున ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి కీ హండ బాల్ గేమ్ కి సెలక్షన్ అయ్యారు. ఈ పోటీలు తేది మే 2 నుండి మే 12 వరకు మహత్మ గాంధీ యూనివర్శిటి కేరళ రాష్ట్రం లోని కొట్టాయంలో జరుగుతాయి. ఈ సందర్భంగా జగిత్యాల ఎస్ కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం సి.హెచ్. మధు కు మెమొంటోను అందేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగెల అశోక్, వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. కోరుకంటే రవి కుమార్, ఎలిజబెత్ రాణి, మరియు అధ్యాపకులు ఉన్నారు.







## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ స్క్రూయిజ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

# కోతి వైద్యం..



ఒక రోజు నక్కవైద్యుని వద్దకు గుర్రం అన్న వస్తూనే " అయ్యా మోకాళ్ళ నొప్పులు" అని నీరసంతో కూలబడ్డాడు. " మునగ ఆకు వేడి చేసి నొప్పి ఉన్న భాగపైన కట్టుకట్టు. వయసుతోపాటు శరీర భారాన్ని తగ్గించుకోవాలి ఈచూర్ణం మూడు పూటల కొద్దిగా తీసుకో ". అని చెప్పి పంపించాడు.నక్క.

అడవిలో మూలికల సేకరణకు వెళుతూ " తన సహయకుడు కుందేలుతో రేపు వస్తాను " అని చెప్పి వెళ్లాడు .

కడుపు నొప్పితో వచ్చిన ఎలుగు బంటికి నక్కలేదని విచారంతో తిరిగి వెళుతుంటే ,పక్కనే ఉన్న చెట్టుపైన ఉన్నకోతి " ఎలుగు బంటి మామా ఏమిటి సంగతి అలా ఉన్నావు " అన్నాడు. " ఈ చెవిటి వాడికి అడవిలో అన్ని విషయాలు కావాలి అనుకుంటూ " అల్లుడు కొండపైన గుహలో రెండు తేనె తుట్టెలు కంటబడితే ఆరగించాను కడుపునొప్పితో బాధపడుతూ వస్తే, నక్కవైద్యుడు లేరట " అన్నాడు బిగ్గరగా ఎలుగుబంటి.

" బాధ పడకు నాదగ్గర నక్క వైద్యుడు ఇచ్చిన ఆకు ఉంది, ఈసునాముఖి ఆకు చూర్ణం మూడు పుటలా తిను "అని అందించాడు కోతి.

ఇదంతా చెట్టుపై నుండి గమనిస్తున్న పిల్లరామచిలుక కోతిని చూస్తూ యాత్ర వైకుంఠ మాత్ర నీచేతి బావకోతి'అంది."

ఏమిటి నాచేతి మాత్ర వైకుంఠ యాత్రా? నేను వైద్యుడిని అవతున్నానని నీకు అసూయ" అన్నడు కోతి .

మరుదినం ఉదయం నక్కమామ వచ్చేసరికి ,ఎలుగుబంటుని వెదురు బద్దలపై వేల్లాడ తీసుకునీ రెండు ఎలుగుబంట్లు మోసుకు వచ్చాయి.

'గోవిందా గోవిందా!'అరవసాగింది పిల్లరామచిలుక.

" ఏంజరిగింది " అన్నాడు నక్క.

"నేను కడుపునొప్పి అని వచ్చాను,మీరులేరు తిరిగి వెళుతుంటే కోతి పిలిచి మందు ఇచ్చాడు. అంతకు ముందు మాములుగా కడుపునొప్పి, విరేచనాలే అవుతున్నాయి కోతిబావ ఇచ్చిన మందు తిన్నాక, మోన్న తిన్న తేనె కూడా పడుతుంది "అని బావురుమన్నాడు ఎలుగుబంటి .

" ఏంమందు ఇచ్చావు" అన్నాడు నక్క. కోతిబావ సునాముఖి ఆకు చూపించాడు కోతి.

" ఓరి నీచెముడు పాడుగాను సునాముఖి ఆకు తింటే సుఖ విరేచనం అవుతుంది.విరేచనాలు అవుతున్నాయి అని నువ్వంటే, కోతికి చెముడు కనుక విరేచనాలు కావడానికి, గతంలో కోతికి నేను ఇచ్చిన ఆకు నీకు ఇచ్చాడు. భయపడక ఇదిగో మెంతుల పొడి పెరుగులో కలిపి మూడు పూటలు తీసుకో " అని ఎలుగుబంటిని సాగనంపాడు నక్క.

వెళుతూ తన శక్తికొద్ది బలంగా లాగిపెట్టి కోతిబావ పిర్రపై కసితీరా తన్ని తనవాళ్లతో కలసి వెళ్లాడు ఎలుగుబంటి .

దెబ్బకు బల్లిలా చెట్టుకు అంటుకున్న కోతిబావను చూస్తు ఆరోగ్యం సరిలేనప్పుడు, వైద్యుని వద్దకు వెళ్లాలి అంతే కాని సొంత వైద్యం చేసుకోవడం, ఎవరు చెపితే వారి సలహా తో తప్పుడు మందులు మింగితే ఇలాంటి ప్రమాదాలే ప్రాణాలమీదకు తెస్తాయి. సొంతవైద్యం ప్రాణాంతకం వైద్యుని సలహామేరకే మందులు వాడాలి అప్పుడు ఎటువంటి సమస్యలు తలఎత్తవు" అన్నాడు నక్క.

బెల్లంకొండ నాగేశ్వరరావు.
చెన్నయ్ .

# మోడీ నామ జపంతోనే ఎన్నికల ప్రచారం!



మోడీ నామ జపంతో ఎన్నికల ప్రచారం సాగుతోంది. మళ్లీ మోడీ రావాలన్న ఏకైక నినాదంతో బిజెపి ముందుకు వెళుతోంది. పదేళ్లో అనేకానేక సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటికి సమాధానం లేదు. మరనో ఐదేళ్లు అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో కూడా హామీ లేదు. ఇకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోను, కాంగ్రెస్ ప్రతిపాదించిన హామీలను విమర్శిస్తున్న బిజెపి ఇందులో ఎదురుదాడి చేసే ప్రయత్నాలు తప్ప ప్రజలకు బలమైన హామీ ఇవ్వడం లేదు. ప్రధానంగా జిఎస్టీ, ఉద్యోగాల కల్పన, గ్యాస్, తదితర అంశాలపై సూటిగా సమాధానం చెపడం లేదు. ఎంతసేపు అయోధ్య, ఆర్టికల్ 370 తొలగింపు వంటి వాటినే బిజెపి ప్రధానంగా ప్రస్తావిస్తోంది.కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొనేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటె బిజెపి మాత్రం విధానాలు, దేశ భవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. కానీ మోడీ వచ్చాక ఆయన చెప్పిందే పార్టీలో ఓకే అన్న విధంగా తాయరయ్యింది.బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండెడివి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకో గలిగేవారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేం దుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదన్న చందంగా బిజెపి ప్రచారం సాగుతోంది. టూ పరోక్షంగా సంకేతాలిచ్చారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ అవతార పురుషుడిగా కీర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా- ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్ఠకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగు తున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దం పడుతుంది. ఇందులో కేవలం మోడీని పొగడడం తప్ప మరోటి కానరావడం లేదు. కాంగ్రెస్ హామీలను ప్రస్తావించడం లేదు. వారికన్నా బెటర్గా చేస్తామని చెప్పడం లేదు. కేవలం మోడీ..మోడీ..మోడీ అన్న నామ జపంతో ఎన్నిలకను ముగించాలని చూస్తున్నారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. మోడీ సైతం ఇది మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీలో అంతా ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరి స్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు. ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు.

ఈశాన్య రాష్టాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా, రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పదేళ్లుగా మోడీని నమ్మారు. ఇప్పుడు కూడా నమ్మితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా అన్నది బిజెపి నేతలు చెప్ఆపలి.

# తెలుగు సాహిత్యాన్ని మలుపు తిప్పిన అభ్యుదయ కవి శ్రీ శ్రీ

ఏప్రిల్ 30...
మహాకవి
శ్రీ శ్రీ జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494



ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ద ప్రతిష్టులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 – జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరిం చిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు.

సమాజం ఎలా ఉండాలో నిర్ణయించేది, శాసించేది కవి, కవిని అనుసరించడమే సమాజ వీధి అని నిర్దేశించిన యుగకవి శ్రీశ్రీ తాను, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసించినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ వుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహాప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది. 1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ ట్రేటర్ గా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు.

1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, మరిన్ని గొప్ప రచనలు చేసారు. సమాజాన్ని ఎదిరించే రచనలు చేసిన, సినిమాలకు పాటలు, మాటలు రాసారు. కవిగా భక్తి, రక్తి, విప్లవం ఇలా అన్నీ రంగాలలో తన ప్రతిభ చూపాడు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహమాడారు.

1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన జరిపారు. అయినా రాజకీయాలలో నిలదొక్కుకోలేకపోయారనడం కన్నా, ఆయనను కమ్యూనిస్ట్ పార్టీలు సరిగా ఉపయోగించుకోలేదనడం సబబుగా ఉంటుంది. ఈయనొక్కడే కాదు ఎంతో మందిని కమ్యూనిస్టులు ఊపయోగించుకోలేకపోవడం వల్ల, ఛాందస భావాలను వ్యతిరేకించే కమ్యూనిస్టులే ఛాందసులుగా మారడమే విశేషం.

శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామ రాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు.

తెలుగులో మొట్టమొదటి డబ్బింగ్ సినిమా ఆహుతికి శ్రీ శ్రీ మాటలు పాటలు వ్రాశారు. బి.విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించుకున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు! మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి), హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన),తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు.

తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.

# ప్రతి పంటకు రూ. 500 బోనస్ ‘ఒక బోగస్’

## రైతు కూలీలకు 12 వేలు ఇస్తామని హామీ నిలదీయండి : ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కేంద్రం లో గ్రామ ఉపాధి హామీ కూలీలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఎన్నికల ఇంచార్జి,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి కలిసినారు.కారు గుర్తు కు ఓటు వేసి బి ఆర్ యస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని గెలిపించాలని ఎమ్మెల్యే కోరినారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధి హామీ కూలీలు 150 రోజుల పని దినాలు 350 రూపాయల కూలీ పెంచే వరకు వారి పక్షాన పోరాడతాం. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే బి ఆర్ యస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. 130 కోట్లతో రోళ్ళ వాగు ప్రాజెక్ట్ పూర్తి చేయటం జరిగింది. 17 కోట్లతో గణేష్ పల్లి లో రోల్ల వాగు లో భూమి కోల్పోయిన నిర్వాసితులకు నిదులు కేటాయించడం జరిగింది. కళ్యాణ లక్ష్మి పేదల పాలిట గొప్ప వరంఅయితే ఆడబిడ్డలకు ఇవ్వాల్సిన బతుకమ్మ చీరలు కూడా ఇవ్వలేదు. మెడికల్ కాలేజి,మాతా శిశు ఆసుపత్రి ఏర్పాటు తో పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటు లోకి వచ్చింది. ప్రతి పాఠశాలలో సన్న బియ్యం తో పాటు, ఆంగ్ల మాధ్యమం ద్వారా కార్పొరేట్ స్థాయి విద్య అందించినాము. బీర్ పూర్ ను మండలం గా చేసి ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించడం జరిగింది,మండలానికి 108 అంబులెన్స్ లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా మంజూరు చేయటం జరిగింది.భారీ వర్షాలకు రంగ సాగర్, మంగేల, చిత్ర వేణి గూడెం, చిన్న కొల్వాయి, రేకుల పల్లి గ్రామాలు కరెంట్ వ్యవస్థ ధ్వంసం కాగా 800 స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ లు, రోడ్లు త్వరిత గతిన చర్యలు చేపట్టి పూర్తి చేయటం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు 2000 వేల పెన్షన్ ఇప్పటికీ 2 లక్షలు వరకు ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేయటం తో లబ్ది పొందారు. కెసిఆర్ సంక్షేమ పథకాలే తప్ప ఇప్పటి వరకు కాంగ్రెస్ పథకాలు అమలు కాలేదు. గ్రామాల్లో తాగు నీటి ట్యాంక్ ల నిర్మాణం వల్ల తాగు నీటి గోస తీరింది. విఎషన్ కాకతీయ,కాళేశ్వరం వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఆరోగ్య లక్ష్మి ద్వారా అంగన్ వాడి లో ప్రతి రోజూ బాలింతలకు కోడి గుడ్డు అందించం,కాంగ్రెస్ మోస పూరిత హామీలతో అధికారం లోకి వచ్చింది. ప్రతి ఆడబిడ్డకు 2500, 2 వేల పెన్షన్ ను 4 వెలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు,జీవన్ రెడ్డి దేవుని సాక్షిగా ప్రమాణం చేసిన హామీలు సైతం అమలు చేయటం లేదు. ప్రతి పంటకు 500 బోనస్ ఒక బోగస్ మాత్రమే. రైతు కూలీలకు 12 వెలు ఇస్తామని హామీ ఇచ్చారని ప్రజలు ఎన్నికల్లో నిలదీయాలి అని అన్నారు, ఏమైంది చెప్పాలి. బి అర్ ఎస్ హయాంలో మేనిఫెస్టోలో లేని చెప్పని ఎన్నో హామీలు అమలు చేయటం జరిగింది.కెసిఆర్ బస్సు యాత్ర ఫలితం గానే చివరి తడి నీటి విడుదల చేయటం వల్ల నేడు వరి పొలాలు కోత దశకు వచ్చాయి.అన్నదాతకు లాభం జరిగింది.కవిత ను అన్యాయంగా అరెస్ట్ చేశారు. కడిగిన ముత్యం లా బయటకు వస్తుంది.ఆగస్టు లో రుణ మాఫీ చేస్తామని అబద్దాల ప్రచారం చేస్తున్నారు. ప్రజలు ఆలోచన చేయాలి.అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకున్న నాయకుడు కెసిఆర్. కెసిఆర్ నిలబెట్టిన బాజీ రెడ్డి గోవర్దన్ కి ఓటు వేసి గెలిపించాలని, మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోలుముల రమణ, రైతు నాయకులు మెరుగు రాజేశం, మాజీ ఉప సర్పంచ్ హరీష్, మాజీ వార్డు సభ్యులు రామచంద్రం, కృష్ణ మూర్తి, పాక్స్ డైరెక్టర్ రామన్న, నాయకులు సల్ల రామన్న, లక్ష్మణ్, వొల్లాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నాకు దొంగ బీఫారం ఇచ్చిన నీఅయ్యనడుగు

**రాజేందర్ రావు ఎవరో చెప్తాడు**

**కేటీఆర్ ఒక థర్డ్ గ్రేడ్ పర్సన్**

**బీఆర్ఎస్ నేతలు అంతా వలస పక్షులు**


**నా తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తా**

**ఒకసారి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి**

**పార్లమెంట్ ప్రజానీకానికి వెలిచాల అభ్యర్థన**

**నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**

**కరీంనగర్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** థర్డ్ గ్రేడ్, దొంగ కల్వకుంట్ల తారక రామారావు మీడియా ముఖంగా వెలిచాల రాజేందర్ రావు ఎవరు అని అడుగుతున్నాడు అంట.. నాతో ఖర్చు పెట్టించి, అవసరం ఉన్నంత వరకు నన్ను వెంట తిప్పుకొని, ఎన్నికల్లో పోటీ చేయమని అభ్యర్థించి, చివరకు దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్య కెసిఆర్ ని అడిగితే నేనెవరో చెబుతాడని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ గడ్డమీద పుట్టి, ఇక్కడే చదివి, ఇక్కడ జనాల మధ్య పెరిగిన నా గురించి అమెరికాలో బాత్రూంలు కడిగిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కరీంనగర్ లో కాల్ మోపితే స్థానిక ప్రజలు కేటీఆర్ కు బడిత పూజతో స్వాగతం పలుకుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కరీంనగర్ నగరంలోని మంచిర్యాల చౌరస్తా, భగత్ నగర్ చౌరస్తా, కాశ్మీర్ గడ్డ రైతు బజార్ ప్రాంతాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్ లలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తాను చిన్నతనం నుండి జగపతిరావు తనయుడుగా ఇక్కడ ప్రజలకు సుపరిచితుడునని, తన తండ్రి కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఇక్కడ ప్రజలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేసేందుకే ఎంపీగా పోటీ చేస్తున్నానని, జగపతి రావు తనయుడుగా నీ ముందుకు వచ్చిన తనను హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి కరీంనగర్ ప్రకటిస్తున్న తనకు స్థానికుల నుండి వచ్చే ఆదరణ అమోఘ మని, జీవితాంతం మీ ప్రేమను మర్చిపోనని, తన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కరీంనగర్ ప్రజల సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. 35 ఏళ్ల క్రితం తన తండ్రి జగపతి రావు కట్టిన ట్యాంకుల నుండే నేటికీ కరీంనగర్ ప్రజల దాహార్తి తీరుతుందని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధి పథంలో ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ శాంక్షన్ అయిందని, దాన్ని తెచ్చింది నేనేనంటూ బోయినపల్లి వినోద్ సంకలు గుద్దుకుంటున్నారని విమర్శించారు. స్మార్ట్ సిటీ పేరుతో కేంద్ర నుంచి వచ్చిన నిధుల్లో బండి సంజయ్, వినోద్ లు 30% వాటాను దొబ్బి తిన్నారని ఆరోపించారు. దేవుడు బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే బండి సంజయ్ తానే శ్రీరామున్ని అనే భ్రమలో ఉన్నారని, కానీ సంజయ్ కి బుద్ధి, సిగ్గు, చదువు, సంస్కారం ఏ ఒక్కటి లేవని ఎద్దేవా చేశారు. కాశ్మీర్ గడ్డ మార్కెట్లో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.... తన తండ్రి జగపతిరావు రెండు రోజులకొకసారి మార్కెట్కు వచ్చేవాడిని, వృద్ధుల వద్ద నుండి ఉన్న కూరగాయలు మొత్తం కొనుగోలు చేసి, ఇంటికి తీసుకొచ్చి వంట చేసి మళ్లీ వారికే భోజనం పంపించేవారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్లోని షెడ్యూల్ కూల్చి మిమ్మల్ని రోడ్డుకీడచ్చిందని, కానీ ఏ మొఖం పెట్టుకొని బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నాడో గ్రహించాలని కోరాడు. ఇక 25 కోట్ల ఎంపీల్యాడ్స్ నిధులలో కేవలం 5 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన దద్దమ్మ బండి సంజయ్ అందులోంచి ఒక 15 కోట్లు మార్కెట్ భవన నిర్మాణానికి ఉపయోగించాల్సిం దని, కనీసం ఆ సంస్కారం కూడా లేని చవట అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని వినోద్ కుమార్ ప్రయత్నించారని, ఇక 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా తన భార్య పుస్తెలు అమ్మి నామినేషన్ వేశానని ప్రకటించిన బండి సంజయ్ నేడు వందల కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నాడని ఈ ఇద్దరి అవినీతిపరులను ఇంటికి పంపించే బాధ్యత ప్రజలపై ఉందని కోరారు. తన కుటుంబం మొదటినుంచి ఆర్థికంగా బలమైందని, ఎలాంటి చిన్న మచ్చ కూడా లేని తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచిన నెలలోపే పనులు ప్రారంభించి మూడు నెలల్లో మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి రైతులకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలలో సమన్వయ కమిటీ చైర్మన్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నడిపెల్లి అశోక్ రావు, మహమ్మద్ ఆరిఫ్ లతోపాటు ఆయా డివిజన్లోకి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి: ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్

**గొల్లపల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో జిల్లా పోలీస్, కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును డీఎస్పీ రఘు చందర్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా రఘు చందర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలియజేశారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. అక్రమ మద్యం,నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో జగిత్యాల డిఎస్పీ రఘు చందర్, సి.ఐ.ఎస్.ఎఫ్. అధికారి సచ్ వన్, ఆర్ఐ వేణు ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి, మనీశ్, వినోద్ రెడ్డి, గొల్లపెల్లి ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ గణేష్, ప్రకాష్, వేణు, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## గాంధీ ఆసుపత్రి ఎదురుగా గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి ఎదురుగా మరో గుర్తు తెలియని డెడ్ బాడీ వెలుగు చూసింది. చిలకలగూడ సబ్ ఇన్స్పెక్టర్ పి. కిషోర్ కథనం ప్రకారం... గాంధీ ఆసుపత్రి మెయిన్ గేట్ ఎదురుగా మెట్రో ఫిల్లర్ నెం. 1030 వద్ద 40%–%45 ఏండ్ల వయస్సు కలిగిన వ్యక్తి డెడ్ బాడీని పెట్రోలింగ్ పోలీసులు గమనించారు. అయితే డెడ్ బాడీ వద్ద ఎలాంటి వివరాలు లభించక పోవడంతో డెడ్ బాడీని మార్చురీలో భద్రపరిచి, కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తిని ఎవరైన గుర్తుపట్టితే చిలకలగూడ పీఎస్ లో తమను సంప్రదించాలని చిలకలగూడ ఎస్.ఐ. కిషోర్ కోరారు.

## మద్యానికి బానిసై యువకుడి మృతి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** భార్యాభర్తల మధ్య వచ్చిన చిన్న చిన్న గొడవలతో మద్యానికి బానిసైన ఓ యువకుడు మానసిక ఆవేదనతో మృతిచెందిన సంఘటన మండలంలోని రత్నగిరి గ్రామంలో చోటుచేసుకుంది. వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు అందించిన వివరాల ప్రకారం బానోత్ సంపత్ అనే యువకుడికి 3 సం.ల క్రితం స్టేషన్ ఘన్ పూర్ మండలం సీతా తండాకు చెందిన మంజులతో వివాహం జరిగినది. సజావుగా సాగిన వీరి జీవితంలో గొడవలు మొదలయ్యాయి. గొడవలతో విసిగిపోయిన భార్య అతడిని వదిలేసి తల్లిగారింటికి వెళ్లిపోయింది. దీంతో భార్య వదిలేసి వెళ్లిందని తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. మార్చ్ 28 న, బంధువుల పెళ్లి ఊరేగింపులో అతిగా మద్యం సేవించి డ్యాన్స్ చేస్తూ సీసీ రోడ్డుపై కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. తలనొప్పి తీవ్రత తగ్గక పోవడంతో ములకనూరులో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వారి సూచన మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఏప్రిల్ 18 న, నిమ్స్ హైదరాబాద్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఈనెల 28 న, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా కోమాలోకి వెళ్లి ఆదివారం మరణించినట్లు తెలిపారు. మృతుని తండ్రి బానోత్ రెడ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తెలంగాణ జన సమితి పార్టీ 6వ ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ జెండా ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29 (ప్రజామంటలు):** ప్రో. కోదండరాం సార్ సారథ్యంలో ప్రజా సమస్యలపై పోరాటం లో తెలంగాణ



జన సమితి పార్టీ ముందు ఉంటుంది. తెలంగాణ జన సమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి మరియు రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి. తెలంగాణ జన సమితి పార్టీ 6వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో ని కొత్త బస్టాండ్ లో తెలంగాణ జన సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సంధర్బంగా మాట్లాడుతూ ప్రజల సమస్యల పై పోరాటం లో తెలంగాణ తెలంగాణ జన సమితి పార్టీ ముందు ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ సంధ్భంగా తెలంగాణ జన సమితి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏషాల గంగా రెడ్డి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడ రాజా రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షులు కంతి రమేశ్, విద్యార్థి జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జిల్లా పెల్లీ దిలీప్ కుమార్, రైతు నాయకులు రెబ్బట్టి మల్లయ్య యాదవ్, కాట దశరథ్ రెడ్డి, పత్తి రెడ్డి శ్రీనివాస్ , కనుక మహేష్ , గడసంద రవి, కంతి ప్రశాంత్, మండల కార్యదర్శి కలాల ప్రవీణ్, మైనారిటీ నాయకులు రిజ్వాన్, నాయకులు లాడ రాజా రెడ్డి , నచుపల్లి తిరుపతి, అల్లడి మణిదీప్, ఏనుగు నరేందర్ రెడ్డి, ఒదే శ్రీనివాస్, తాకల గోవర్ధన్, గుమడ నర్సయ్య, నిరటీ అరవింద్, సుదుల రాజు, నాయకులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**జగిత్యాల రూరల్ ఏప్రిల్ 28 (ప్రజామంటలు):** నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం రోజున జగిత్యాల జిల్లా , మండలం తాటి పల్లి ,చల్ గల్ వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంచార్జిలను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట డిటిసిఎస్ వర ప్రసాద్ ఉన్నారు.



# నెరవేరిన లక్షెట్టిపేట భక్తుని కోరిక

## లక్షెట్టిపేట నుండి పొలాస సహస్ర లింగాలయంకు పాదయాత్ర

జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట కు చెందిన మాదంశెట్టి రామచందర్, మాడ వేణుగోపాల్, రాచర్ల శ్రీనివాస్ లు లక్షెటీపేట నుండి పొలాస సహస్ర లింగాల దేవాలయంకు పాదయాత్ర చేసుకుంటూ వచ్చి, సహస్ర లింగాలను దర్శించుకున్నారు. వారు తమ కోరిన కోరికలు నెరవేరిన సందర్భంలో తమ మొక్కు చెల్లించుకున్నామని తెలిపారు. వీరిని అభినందిస్తూ కుటుంబ సభ్యులందరికీ సహస్ర లింగేశ్వర స్వామి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఆలయ వ్యవస్థాపకులు నలమాసు గంగాధర్ వారికి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అల్లీపూర్, అయోధ్యలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

## పాల్గొన్న జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి -లక్ష్మణ్

రాయికల్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్, అయోధ్య గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి %-% లక్ష్మణ్. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100% నెరవేర్చగల పార్టీ కాంగ్రెస్ పార్టీని ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయల కూలీ పెంచి ఎండాకాలంలో అదనంగా 50 రూపాయలు ఇచ్చేందుకు మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకే ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రభుత్వము ఏర్పడిన మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలుపరిచి మహిళా సంక్షేమంకే పెద్ద పీట వేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు అలాగే రానున్న రోజుల్లో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రత్యేకంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం అలాగే ఐదు లక్షల రుణ సదుపాయం కల్పించడంలో జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు ఉండే విధంగా చేస్తారని దానికి మాది గ్యారెంటీ అని అన్నారు. బీడీ కార్మికుల కొరకు ప్రత్యేకంగా జగిత్యాలలో పిఎఫ్ ఆఫీస్ అలాగే ఆసుపత్రిని నిర్మిస్తానని జగిత్యాల జిల్లా కేంద్రంలో పాస్ పోర్ట్ ఆఫీస్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపుతానని అన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని రాబోవు రోజుల్లో కచ్చితంగా హామీలను నెరవేర్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చేతి గుర్తుపై ఓటు వేసి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



హనుమకొండ సుబేదారి లోని వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కల్సిన వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమితులైన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్).

# బిల్లా యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరికలు

వేలేర్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రానికి చెందిన 50 మంది నాయకులు వివిధ పార్టీల నుండి మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఉందన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీలో సంపత్ రెడ్డి, చంద్రమౌళి, రాజయ్య, మహిపల్, మల్లయ్య, అనిల్ చేరారు.

# ఆర్.టి.సి. డ్రైవర్లు, కండక్టర్లకు చల్లటి జ్యూస్ పంపిణి

సికింద్రాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్.టి.సి. డ్రైవర్లు, కండెక్టర్లు, ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న పాదచారులు, వాహనదారులకు చల్లటి జ్యూస్ ను అందించాము. మండుటెండను సైతం లెక్కచేయకుండా సామజిక సేవలను నిర్వహిస్తున్న స్కై ఫౌండేషన్ కు ఆర్.టి.సి. సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, చల్లటి జ్యూస్ ను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం, హరీష్ కుమార్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.



హనుమకొండ సుబేదారి లోని వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు క్యాంప్ కార్యాలయం నందు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధరాణి

మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా నియామకం అయినా గోల్కొండ ప్రవీణ్ కుమార్. నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కల్వకుంట్ల సుజిత్ రావు, డాక్టర్ జే.యన్ వెంకట్, కృష్ణారావు, జలపతి రెడ్డి, ఎడ్ల నవీన్ లకు, మొగిలిపేట గ్రామ కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.



# సంస్కరణ సభకు హాజరైన మహారాష్ట్ర మాజీ గవర్నర్

మెట్ పల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



మెట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు చిట్నేని రఘు రావు తండ్రైన చిట్నేని అనంత కిషన్ రావు వారం రోజుల క్రితం అ నా రో గ్య ం తో మరణించడంతో ఆయన సంస్కరణ సభకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు హాజరై ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సంఘ కన్వీనర్ గా చర్లపల్లి ఆనంద్ గౌడ్ నియామకం

మెట్ పల్లి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



ప్రదేశ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సంఘ కన్వీనర్ గా న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్ ను నియమించడం జరిగింది. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడ నరసింగరావు చేతులమీదుగా ఇట్టి నియామక పత్రాన్ని చర్లపల్లి ఆనంద్ గౌడ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గద్దె నరహరి, సేవాదళ్ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బావు శంకర్ గౌడ్ లతో పాటు పలువురు గీతా కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



కరీంనగర్ పార్లమెంట్ ఎలక్షన్ల సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించడం కోసం ప్రచారంలో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జమ్మికుంట భారీ భహిరంగ సభకు వస్తున్నారు. పొన్నం ప్రభాకర్ అన్న నాయకత్వంలో వొడితలప్రణవ్ బాబు గారి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అందరూ కలిసి పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాట్లు చేయడం జరిగింది కావున రేపు మధ్యాహ్నం రెండు గంటలకు జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ కలదు. కావున జమ్మికుంట పట్టణంతో పాటు హుజరాబాద్ నియోజకవర్గం నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, ఎలగందుల సరూప శ్రీహరి, పొన్నగంటి సారంగం, పొన్నగంటి రామ్మూర్తి, బిట్ల కళావతి మోహన్, కుతాడి రాజయ్య దేశిని రాధా సదానందం, గుల్లి పులమ్మ మొగిలి, రవికంటి రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన అంబాల రాజు

జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు అంబాల రాజు సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు ప్రణవ్ బాబు అంబాల రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రతి గడపగడపకు చేరేందుకు, కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపెల్లి నాగరాజు, ఎగేటి సదానందం మ్యాకమల్ల అశోక్, ఇనుగాల సతీష్, చిన్నవేన రమేష్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కి మద్దతుగా పలు మండలాల్లో జెడ్పి చైర్ పర్సన్ ప్రచారం

జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):





రూరల్ మండలములోని జాబితపూర్, లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. అనంతరం స్థానిక ఉపాధి హామీ పని కూలీలతో కలిసి మాట్లాడి మన నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇచ్చిన హామీ మేరకు పని దినాలు మరియు కూలీ పెంచే వరకు వారి పక్షాన పోరాడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన డా. భోగ శ్రావణి

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీర్పూర్ మండల్ తుంగూరు గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యసించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, ఇండియన్ పీపుల్స్ పోరం యూఏఈ అధ్యక్షులు జితేందర్ వైద్య, బీర్పూర్ మండల జడ్పిటిసి పాత పద్మ రమేష్, బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, బీర్పూర్ మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా రమేష్, కోమన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీపతి రమేష్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహేష్ యాదవ్, జిల్లా పదాధికారులు, మండల పదాధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి.ఎం. సభకు స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజామంటలు):



మే 3 న జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం రాజారం పల్లె గ్రామంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభకు సంబందించిన సభ స్థలాన్ని, మీటింగ్ ఏర్పాట్లను అధికారులతో, మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ ఐండ్ డ్రివ్ కేసులో ఒకరికి 4 రోజుల జైలుశిక్ష

జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజామంటలు):

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజుల జైలు శిక్ష. ఇస్రాజ్ పల్లె కి చెందిన మధుకర్ (38) మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

# బీఆర్ఎస్ గెలుపుకు ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి

## బీఆర్ఎస్ నాయకులు పుశ్వంత్ రెడ్డి

సికింద్రాబాద్ ఏప్రిల్ 29 (ప్రజామంటలు):

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని సనత్ నగర్ బీఆర్ఎస్ నాయకులు పుశ్వంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన పద్మారావునగర్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ తో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పుశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ...గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో నభూతో:న భవిష్యత్ రీతిలో అభివృద్ధి, సంక్షేమ పనులను అమలు చేసిన ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ చేసిన పనులకు కృతజ్ఞతగా ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎవరు కూడ చేయలేని అభివృద్ధి, సంక్షేమ పనులను కేసీఆర్ చేసి,చూపించారని అన్నారు. ఈసందర్భంగా పద్మారావునగర్ లోని ఎన్టీఆర్ విగ్రహ సమీపంలో ఏర్పాటు చేయనున్న బీఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల కార్యాలయ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ ఇంచార్జీ ఎల్.వెంకటేశన్ రాజు, నాయకులు ఏసూరి మహేశ్, శ్రీరాములు, శ్రీకాంత్ రెడ్డి, లంబు శ్రీనివాస్, సుధాకర్రెడ్డి, ముక్క శ్రీనివాస్, రాంబాబు, నాను, అనితా రెడ్డి, దుర్గా, అమృతమ్మ, పి. లక్ష్మీ, లావణ్య, రాజేశ్వరీ, కుషాల్, నాగులపల్లి మల్లేశ్, సురేశ్, వెంకట్, ఎం. హరిచారి పాల్గొన్నారు.



# ప్రాంతీయ పార్టీల మనుగడపై బిజెపి దెబ్బ

## ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): ఎట్టకేలకు బిజెపి కోరుకున్నట్లుగా అరవింద్ కేజ్రీవాల్ ఆయన పరివారం జైలుకు వెళ్లింది. హేమంత్ సోరేన్ కూడా జైలులోనే ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా జైలులోలనే ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల నేతలను భయపటెటడం ద్వారా బిజెపి దేశంలో బలమైన రాజకీయ పార్టీగా తిరుగులేకుండా చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తోంది. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే మరింతగా వేదింపులు తప్పవన్న బయం కూడా ఉంది. దీంతో ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్ ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తార స్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయం కృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# కాంగ్రెస్‌కు అభ్యర్థి వెన్నుపోటు

## బిజెపి మాయలో పడి నామినేషన్ ఉపసంహరణ



ఇండోర్, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి మరో గట్టి దెబ్బ తగిలింది. ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్ తన నామినేషన్‌ను సోమవారంనాడు ఉపసంహరించుకున్నారు. నామినేషన్ ఉపసంహరణ కోసం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ మండోలాతో కలిసి ఆయన కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని కలవరపాటుకు గురిచేసింది. ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లాల్వానిపై బమ్‌ను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నిలబెట్టింది. మే 13న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ నామినేషన్‌ను బమ్ ఉపసంహరించున్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో బీజేపీలోకి బమ్‌ను స్వాగతిస్తున్నామంటూ బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి కైలాష్ విజయవర్గీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ సారథ్యంలో అక్షయ్ బాంత్ బమ్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామంటూ ఆయన పోస్ట్ చేశారు. మరోవైపు, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, విదిశ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం కాంగ్రెస్ పార్టీకి చురకలు వేశారు. అభ్యర్థులు సైతం పార్టీలో ఇమడలేని పరిస్థితిలో గ్రాండ్ ఓల్డ్ పార్టీ (కాంగ్రెస్)లో ఉందని ఆయన విమర్శించారు. మే 13న ఇండోర్‌తో సహా రాష్ట్రంలోని 7 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. మధ్యప్రదేశ్‌లో నాలుగు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న మొదటి, రెండో విడత ఎన్నికలు జరుగగా, తదుపరి రెండు విడతలు మే 7, మే 13న జరుగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్లమెంటరీ ప్రాతినిధ్యం ప్రకారం 29 లోక్‌సభ స్థానాలతో మధ్యప్రదేశ్ 6వ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. వీటిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 10 సీట్లు రిజర్వ్ కాగా, తక్కిన 19 అన్-రిజర్వ్‌డ్ సీట్లు.

# కాశ్మీర్‌లో భారీగా హిమపాతం

## వర్షాలతో వరదల భయం



శ్రీనగర్,ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): ఓ వైపు భారీ వర్షం ..మరోవైపు ఎడతెగక కురిసే మంచుతో జమ్మూకాశ్మీర్ వణికిపోతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. భారీ వర్షం కురియడంతోపాటు ఎగువ ప్రాంతాల్లో తెల్లవారు జామునుంచి మంచు వర్షం కురుస్తోంది. సోనామార్గ్‌లో తాజాగా కురిసిన మంచు 3 అంగుళాలకు పైగా పేరుకుపోవడంతో శ్రీనగర్-లు?? జాతీయ రహదారి మూసివేశారు. అంతేకాదు జోజిలా, సాధన టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్‌డోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడా భారీ హిమపాతం ముంచేసింది. కాశ్మీర్‌లో రానున్న కొన్ని రోజుల పాటు ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే సోమవారంతో పోలిస్తే తీవ్రత, ప్రభావం తక్కువగానే ఉండబోతోంది. కొన్ని చోట్ల ఆకస్మిక వరదలు, తీవ్రమైన వడగళ్ల వాన, బలమైన గాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. మే 1వ తేదీ వరకు జమ్మూ-శ్రీనగర్ హైవేపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో వరద ముప్పు ప్రమాదం లేదని కాశ్మీర్‌లోని నీటిపారుదల, వరద నియంత్రణ (ఐ అండ్ ఎఫ్‌సి) విభాగం ప్రజలకు హామీ ఇచ్చింది. వాతావరణ పరిస్థితిని తమ డిపార్ట్‌మెంట్ చురుకుగా పర్యవేక్షిస్తున్నదని, ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. జీలం నది, ఇతర నీటి వనరులలో నీటి మట్టాన్ని గంట ప్రాతిపదికన అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.జీలం నది, చుట్టుపక్కల నివసించే ప్రజలు, పర్యాటకులకు శ్రీనగర్ పరిపాలన అధికారులు హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో వరద నియంత్రణ గది ద్వారా జారీ చేయబడిన ఫోన్ నంబర్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. ప్రతికూల వాతావరణం, హిమపాతం హెచ్చరిక కారణంగా కుప్వారాలో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. విద్యార్థుల భద్రత దఅష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అయితే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మాత్రం డ్యూటీలో ఉంటారు. ఞాంబన్-గుల్ రహదారిపై ల్యాండ్ స్లైడ్లు నిరంతరం రుగుతున్నాయి. అనేక కిలోమీటర్ల మేర భూమి కుంగిపోయింది. రాంబన్‌కు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెర్నోట్ గ్రామంలో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ల్యాండ్ స్లైడ్ తరువాత స్థానిక పరిపాలనఅధికారులు చాలా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే ఈ ప్రాంతంలో వర్షాల కారణంగా, పరిస్థితి ప్రమాదకరంగా మారుతుంది. సంఘటన తర్వాత ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 60 వేల మందికి పైగా ప్రధాన నగరంతో సంబంధాలు కోల్పోయారు. ఇళ్లకు పగుళ్లు రావడంతో ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భూమి కుంగిపోవడంతో పంటలు కూడా దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. భూమి క్షీణించడం వల్ల, గూల్, రాంబన్ మధ్య రహదారి కనెక్టివిటీ పోయింది. 16 ఇళ్లు ధ్వంసమయ్యాయి. జమ్మూ యూనివర్శిటీలోని జియాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రకారం, రాంబన్ జిల్లాలోని పర్నోట్ గ్రామంలో భూమి కుంగిపోవడానికి, పగుళ్లు రావడానికి కారణం చీనాబ్ నదిలో జరుగుతున్న టెక్టోనిక్ కదలిక కావచ్చు అని వాతావరణ శాఖా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంటే భూమి ఉపరితలం కింద అల్లకల్లోలం కావచ్చని చెబుతున్నారు.

## తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

### బిజెపి నేత తమిళ సై సౌందర్యరాజన్

హైదరాబాద్,ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని మాజీ గవర్నర్ తమిళి సై ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన తమిళి సై పార్టీ ఆఫీసులో బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని చెప్పారు. అధిష్టానం ఎక్కడి నుంచి ప్రచారం చేయమంటే.. అక్కడి నుంచి చేస్తానని చెప్పారు. రిజర్వేషన్లు తీసే ప్రసక్తే లేదని.. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. సోమవారం ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఆమెకు బీజేపీ నేతలు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన పలువురు బీజేపీ నేతలు వచ్చారు. తెలంగాణలో 10 రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు తమిళి సై. తెలంగాణ గవర్నర్ కు రాజీనామా చేసిన తమిళి సై తమిళనాడులోని చెన్నై (దక్షిణ) లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా తమిళిసై పోటీ చేశారు. దీనికి మొదటి దశలోనే పోలింగ్ జరిగింది. దీంతో తెలంగాణలో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి వచ్చారు.

## మాదిగజాతిని ఎదగకుండా చేస్తున్న రేవంత్

### పానలో కేసీఆరే నయం అన్నమోత్కుపల్లి

హైదరాబాద్,ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): పరిపాలనలో రేవంత్ రెడ్డి కంటే కేసీఆరే నయం అనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాదిగ జాతిని ఎదగకుండా బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ కంటే కేసీఆరే నయం అనిపిస్తుంది. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. కరెంటు లేదు. దళితబంధు లేదు. రైతు బంధు లేదు. తులం బంగారం లేదు. రూ. 2500 మహాలక్ష్మి పథకం లేదు. ఈ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తుంది. రేవంత్ రెడ్డిని కలుస్తున్న వాళ్ళు మొత్తం రియల్ ఎస్టేట్ వ్యాపారులే. వారు తప్ప, పేదలు ఎవరు రావట్లేదు. పేరుకి ప్రజాపాలన అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ప్రగతి భవన్‌లో ప్రజాపాలన అని పెట్టి 3 రోజులకే మూసేశారు. ఒక్కసారి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ ఎందుకు రాలేదు? అంత పని ఏం ఉంది? అని మోత్కుపల్లి నర్సింహులు నిలదీశారు.సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క స్కీమ్ మీద కూడా దృష్టి పెట్టడం లేదు. ఏమైనా అంటే పైసల్ లేవు.. పైసల్ లేవు అంటావు.. పైసల్ ఉంటే నువ్వు ఎందుకు, పైసల్ లేకున్నా పనులు చేయగలిగిన వాడే సమర్థుడు. ఇదేమి వ్యాపార సంస్థ కాదు.. ప్రజాసంస్థ అని కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నరసింహులు పేర్కొన్నారు

## మోడీని పోటీ చేయకుండా చేయాలి

### పటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): : ప్రధాని నరేంద్ర మోడీని ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన వినతిని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లో ఇటీవల ఇచ్చిన ప్రసంగంలో దేవుడు, మందిరం పేరిట ఆయన ఓట్లు కోరి, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనపై అనర్హత వేటేయాలని వినతిలో పేర్కొన్నారు. అర్జీదారుడి విషయాన్ని ఎన్నికల సంఘం చూడాల్సి ఉండగా ఆయన కోర్టును ఆశ్రయించడం పూర్తిగా దురుద్దేశంతో కూడిందని కోర్టు అభిప్రాయపడింది. న్యాయమూర్తి సచిన్ దత్తా ఆయన వినతిని కొట్టివేశారు. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ముస్లింలను 'చొరబాటుదారులు' అనడానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. 'తల్లులు, సోదరీమణుల బంగారం లెక్కలేసి, సంపద సమాచారాన్ని సేకరించి, దానిని పున:పంపిణీ చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొంది. వారు ఎవరికి పున:పంపిణీ చేస్తారు? ఇదివరలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దేశ సంపదపై ముస్లింలదే ప్రధాన హక్కు అని అన్నారు' అని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'మీ కష్టార్జితం చొరబాటుదారులకు పోవాలా? దానిని మీరు ఆమోదిస్తారా?' అని కూడా మోడీ ప్రసంగంలో ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల సంఘం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసులు జారీ చేసింది. స్టార్ ప్రచారకులు తమ ప్రసంగంలో సంయమనం పాటించాలని పేర్కొంది.

## కాంగ్రెస్ వస్తే బీసీగణన పథకాలు

### కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజా మంటలు): మొయినాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జి. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లు పోతాయి.. కాంగ్రెస్ వస్తే బీసీగణన పథకాలు వస్తాయని తెలిపారు. ఇదే విషయాన్ని మొన్నటి సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడగానే.. బీజేపీ నేతలకు గుబులు పట్టుకుందని అన్నారు. అందుకే ఇప్పుడు మాట మార్చి ఏదేదో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్ళలో తన ఇంటికి వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆదరించానన్నారు. ప్రతీ ఒక్కరి కష్టం తెలుసుకుని, తీర్చటానికి ప్రయత్నించానని తెలిపారు. ఐదేళ్ల నుంచి జనాన్ని పట్టించుకోని బీజేపీ అభ్యర్థి.. ఇప్పుడొచ్చి అందరికీ అపాయింట్మెంట్ ఇస్తా, అందరినీ కలుస్తా అంటే ఎవరు నమ్ముతారని ఆరోపించారు. చేవెళ్ల లోక్?సభ పరిధిలో అందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయించే బాధ్యత తనదని రంజిత్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రూ.500కే గ్యాస్ సిలిండరు వస్తుంది.. అర్హులైన వారందరకీ 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు స్కీమ్ వర్తిస్తుందని చెప్పారు.లోక్?సభ ఎన్నికలు అయిపోయాక తాము ఎక్కడికీ పోమని.. ఈ గడ్డ మీదనే ఉంటామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మళ్లీ మీ దగ్గరకే వస్తామని రంజిత్ రెడ్డి తెలిపారు. మీలో ఎవరికైనా ఆరు గ్యారంటీలు అమలుకాకపోతే అప్పుడు అడగండి అని అన్నారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేసి తీరతామని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

## సనత్‌నగర్‌లో పద్మారావు గౌడ్ జోరుగా ఎన్నికల ప్రచారం

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజా మంటలు): ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ పార్టీల నేతలు ప్రచారంలో జోరు పెంచారు. గడపగడపకు వెళ్లి తమకు ఓటేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలో.. బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సనత్ నగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్?తో కలిసి సనత్ నగర్?లో పాదయాత్ర మొదలు పెట్టారు. పద్మారావు గౌడ్?కి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పద్మారావు గౌడ్?కు సనత్ నగర్ నియోజకవర్గ ప్రజానీకం జన నీరాజనం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. సనత్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్?ని గత ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకున్నామన్నారు. ముఖ్యంగా సనత్ నగర్?లో రోడ్లు, డ్రైనేజీ, పార్క్ లు మంచిగా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించేందుకు సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ ప్రజానీకం సిద్ధం అయ్యారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలరని పద్మారావు గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో

# ఎవరూ వేలుపెట్టలేరు

### మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యల్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కొట్టిపారేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలన్న డిమాండ్ వచ్చిందని.. అయితే దీనికి సోనియా గాంధీ అంగీకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో ఎవరు వేలు పెట్టినా చూస్తూ ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారం కేటీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నారని ఆరోపించారు పొన్నం. కాగా గ్రామాల్లోకి వస్తోన్న బీజేపీ నేతల్ని రిజర్వేషన్లపై నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. రిజర్వేషన్లు రద్దు చేయబోమని చెబుతున్న బీజేపీ నేతలు పెంచుతామని ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజా మంటలు): వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వికారాబాద్ నియోజకవర్గంలోని పూడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోదీకి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ నాయకులకు నిద్ర పట్టడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ముందు నిలబడలేకనే.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుంచి పారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఈసారి ఎన్నికల్లో హిందువులంతా ఏకమై భారతీయ జనతాపార్టీకి, నరేంద్ర మోదీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకే రాహుల్ గాంధీ ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. చేవెళ్లలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం ఓట్లను అడ్డం పెట్టుకొని గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చేవెళ్ల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారం కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.మరోవైపు.. కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమని సంగీతా రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ ఎంఐజీ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడడంలో మహిళల పాత్ర అమూల్యమైనని అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పారని కొండా సంగీతా రెడ్డి తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుపుతున్న నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యతన మనందరిపై ఉందని అన్నారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్ర మోడీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని తెలిపారు. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిచడానికి నరేంద్రమోడీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనించజేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కొండా సంగీతారెడ్డి కోరారు. మే 13న జరగనున్న పోలింగ్ లో మహిళంతా పెద్దసంఖ్యలో పాల్గొని కమలపువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా సంగీతారెడ్డి తెలిపారు. ఆమె వెంట వికారాబాద్ బీజేపీ నేత మాధవరెడ్డి, పలువురు మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు

## కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి

సిద్దిపేట,ఏప్రిల్29 (ప్రజా మంటలు): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు ఎక్కువని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలించడని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో, గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతోందన్నారు.చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు పలు దిక్కులకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని 100? అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కృషి చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు,పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళ్లు కోసం బోరులు వేయడం జరిగిందని.. అలాగే వృద్ధులకు ఉచిత అనాథ ఆశ్రమం నిర్మించానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.



# రాజ్‌నాథ్ సింగ్ నామినేషన్ దాఖలు

లక్నో,ఏప్రిల్29(ప్రజా మంటలు): బిజెపి సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ సోమవారం లక్నో లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కేంద్ర రక్షణ మంత్రితో కలిసి నామినేషన్ దాఖలు చేసేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. లక్నో నుంచి మూడోసారి ఎన్నిక కావాలనుకుంటున్న సింగ్, ఇతర పార్టీల సీనియర్ నేతలు బిజెపి ప్రధాన కార్యాలయం నుంచి ఊరేగింపుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి గతంలో ప్రతిష్ఠాత్మకమైన లక్నో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. లక్నోలో ఐదో దశలో మే 20న పోలింగ్ జరగనుంది.



# కెటిఆర్ ఓ డ్రామా ఆర్టిస్ట్: బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్,ఏప్రిల్29 (ప్రజా మంటలు): తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ రాజుకుంటోంది. ఇరు పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ అని.. ఆయనకు ఒకప్పుడు వేసుకునేందుకు బట్టలు కూడా ఉండేవి కావని ఎద్దేవా చేశారు. తనను గాలి తిరుగుడు అనడంపై బండి సంజయ్ మండిపడ్డారు. 'నీ అయ్య లేకపోతే నీ బతుకు ఏంది?' అని కేటీఆర్‌ను నిలదీశారు. తాను జనం కోసం పోరాడానని.. కేటీఆర్ అమెరికాలో చిప్పలు కడిగాడని విమర్శించారు. ఎన్నికలు వస్తేనే కేంద్ర పాలిత ప్రాంతం గుర్తుకు వస్తుందన్నారు. 'నీ అవినీతిని బయట పెడుతానన్నారు. ఇప్పటికే నీ చెల్లె జైలుకు పోయింది. మేం రాముడి వారసులం. మీరు బాబర్ వారసులు' అంటూ కేటీఆర్‌పై బండి సంజయ్ విరుచుకుపడ్డారు.



# ముగిసిన నామినేషన్ల ఘట్టం

## 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజా మంటలు): తెలుగు రాష్టాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. ఏపి వ్యాప్తంగా 175 శాసనసభ నియోజకవర్గాల మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజక వర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు 625 నామినేషన్లు వచ్చాయి. ఇరు రాష్టాల్లో మే 13 న పోలింగ్ జరగనుంది. జూన్ 4 ఫలితాలు వెల్లడించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 271 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమెదించారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించారు. అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో 114 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56, మెదక్ 54, కరీంనగర్ 53, వరంగల్ 58, ఖమ్మం 45, మహబూబ్‌నగర్ 42, నిజామాబాద్ 42, జహీరాబాద్ 40, నాగర్ కర్నూల్ 34, మహబూబాబాద్ 30, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు 24 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు.




# ఏటిఎంలో షార్ట్ సర్క్యూట్: 8లక్షల నగదు దగ్ధం

కోదాడ,ఏప్రిల్29 (ప్రజా మంటలు): సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండలోని ఓ ఏటీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా రూ.8 లక్షల నగదు దగ్ధం అయ్యింది. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం తెల్లవారుజామున ఇద్దరు దుండగులు ఏటీఎంలో చోరీ చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. నగదు ఉన్న పె÷–టటె ఓపెన్ కాకపోవడంతో ఆశ వదులుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అక్కడికి కొద్దిసేపటి తర్వాత ఏటీఎంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి అందులోని నగదు కాలిపోయింది. ఉదయం బ్యాంక్ సిబ్బంది వచ్చి చూసిన తర్వాత విషయం బయటపడింది. సంఘటన స్థలాన్ని గ్రామీణ ఎస్సై అనిల్ రెడ్డి పరిశీలించారు. బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలూ

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా మంటలు): తెలంగాణలో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జరగనున్న టీఎస్ ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఫార్మసీ విభాగానికి సంబంధించిన హాల్‌టికెట్లను మాత్రమే విడుదల చేసిన అధికారులు.. ఇంజినీరింగ్ స్ట్రీమ్ హాల్‌టికెట్లను మే 1న అందుబాటులోకి తేనున్నారు. విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి తమ హాల్‌టికెట్లు పొందొచ్చు. మే 7 నుంచి 11వ తేదీ వరకు టీఎస్ ఈఏపీసెట్ పరీక్షలు జరగనుండగా.. మే 7, 8 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. మే 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈఏపీసెట్‌కు మొత్తంగా దాదాపు 3.54 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకోగా.. అగ్రికల్చర్ అండ్ ఫార్మా విభాగానికి 1,00,260 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కన్వీనర్ డీన్ కుమార్ వెల్లడించారు. మిగతా అందరూ ఇంజినీరింగ్‌కు దరఖాస్తు చేశారని తెలిపారు.



# కెన్యాలో ఘోర ప్రమాదం..

## డ్యామ్ కూలి 42 మంది మృతి

## మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

రిఫ్ట్‌వ్యాలీ (ప్రజా మంటలు): కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ డ్యామ్ కూలడంతో సుమారు 42 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఆఫ్రికా దేశమైన కెన్యాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటి కారణంగా అక్కడ ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన డ్యామ్ లు, నదులు నిండి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని డ్యామ్ లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.ఈ క్రమంలో తాజాగా పశ్చిమ కెన్యాలోని రిఫ్ట్ వ్యాలీ లోని కిజాబె డ్యామ్ నీటి ఉద్ధృతి ఎక్కువ అవ్వడంతో కొట్టుకుపోయింది. దీంతో అందులోని నీరంతా ఒక్కసారిగా దిగువ గ్రామాల్లోని పోటెత్తింది. ఒక్కసారిగా డ్యామ్ లోని నీరు పొంగుకు రావడంతో సుమారు 42 మంది నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించారు. ఈ విషయాన్ని నకురు కౌంటీ గవర్నర్ సుసాన్ కిహికా తెలిపారు. నీటి ఉద్ధృతికి దిగువ ప్రాంతాల్లోని పలు ఇళ్లు, రోడ్లు కొట్టుకుపోయి.. చాలా ప్రాంతాలు బురదలో చిక్కుకున్నాయి. ఇటువంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అక్కడి అధికారులు వెల్లడించారు. అయితే గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 100 మందికిపైగా మరణించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది.

# అమిత్‌షాకు తప్పిన పెను ప్రమాదం

## - బ్యాలెన్స్ కోల్పోయిన హెలికాప్టర్

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): బీహార్ బెగుసరాయ్‌లో హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ బ్యాలెన్స్ కోల్పోవడంతో సోమవారం పెను ప్రమాదం తప్పింది. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా అమిత్ షా బెగుసరాయ్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా కాశ్మీర్ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాశ్మీర్ మాది. కశ్మీర్‌తో రాజస్థాన్, బీహార్‌లకు సంబంధం ఏంటని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. కాంగ్రెస్, లాలూ యాదవ్‌లు 70 ఏళ్లుగా ఆర్టికల్ 370ని తమ అక్రమ సంతానంగా చూసుకుంటున్నారు. ప్రధాని మోదీ రెండోసారి ప్రధాని అయ్యాక ఈ ఆర్టికల్‌ను రద్దు చేశారు" అని అన్నారు.

# కల్లక్కడల్ ఫినామినా

## - భయపెడుతున్న తుఫాన్ - కేరళ, తమిళనాడులకు పొంచిఉన్న ముప్పు

కేరళ (ప్రజా మంటలు): కేరళ, తమిళనాడు తీర ప్రాంతాలను "కల్లక్కడల్ ఫినామినా" భయపెడుతోంది. కేరళలోని మొత్తం తీర ప్రాంతాలు, తమిళనాడులోని దక్షిణ తీరప్రాంతాలు సోమవారం రాత్రి 11.30 గంటల వరకు ఈ వాతావరణ దృగ్విషయాన్ని ఎదుర్కొనున్నాయి. సముద్రాలు అకాస్మత్తుగా ఉప్పొంగి, పెద్ద అలలు తీర ప్రాంతాన్ని ముంచేత్తుతాయి. దీనినే "కల్లక్కడల్"గా వ్యవహరిస్తుంటారు. దీంతో తీరప్రాంత వాసులు, మత్స్యకారులు అప్రమత్తమయ్యారు.సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున, అధికారుల సూచన మేరకు డేంజర్ జోన్ ప్రాంతాలకు దూరంగా ఉండాలని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ తెలిపింది. హార్బర్లలో ఫిషింగ్ ఓడలను సురక్షితంగా ఉంచాలని ప్రజలకు సూచించింది. బోట్ల మధ్య సురక్షిత దూరంలో ఉంచడం ద్వారా ఢీకొట్టే ప్రమాదాన్ని నివారించవచ్చు, ఫిషింగ్ పరికరాల భద్రతను నిర్ధారించాలి అని ఒక ప్రకటనలో తెలిపింది. బీచ్ వద్దకు వెళ్లడాన్ని ప్రజలు పూర్తిగా నివారించాలని హెచ్చరించింది. హిందూ మహాసముద్రం దక్షిణ భాగంలో ఎలాంటి నిర్దిష్ట సూచనలు లేకుండా అకస్మాత్తుగా సంభవించే బలమైన గాలుల వల్ల ఈ ఉప్పెన ఎదురవుతుంది. అందకే దీనిని కల్లక్కడల్ అని పిలుస్తారు.

# తీర్పును వెనక్కి

## – 30 వారాల గర్భవిచ్ఛిత్తి కేసులో తీసుకున్న సుప్రీం నిర్ణయం

దిల్లీ (ప్రజా మంటలు): అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలిక 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు ఇటీవల సుప్రీంకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే.అయితే.. ఈ తీర్పును వెనక్కి తీసుకుంటున్నట్లు సోమవారం వెల్లడించింది. గర్భవిచ్ఛిత్తి తదనంతర పరిణామాలతో తమ కుమార్తె ఆరోగ్యం విషయంలో ఆందోళనగా ఉందని బాలిక తల్లిదండ్రులు వీడియో మాధ్యమం ద్వారా సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బాలిక ప్రయోజనాలే పరమావధిగా పేర్కొన్న సీజేఐ.. ఇదివరకటి ఆదేశాలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు.మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈవిషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఏప్రిల్ ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈమేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది.ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. "ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు" అని అందులో పేర్కొంది.దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన సర్వోన్నత న్యాయస్థానం.. బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచార బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది. ఆ సమయం దాటితే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి.



# మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ ద్రోహంపై 4న దీక్ష: మందకృష్ణ



హైదరాబాద్,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్ష చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇవాళ మంద కృష్ణ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు మాదిగలు ప్రధాన పాత్ర పోషించారు అని మంద కృష్ణ తెలిపారు. తన గెలుపునకు మాదిగలు సహకారం అందించారని స్వయంగా రేవంత్ చెప్పారు. రేవంత్ రెడ్డి వల్ల మోత్కుపల్లి నర్సింహులకు తీవ్ర అవమానం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ నుంచి మాదిగలకు ప్రాధాన్యం లేకుండా పోతుంది. మాలలతో కుమ్మక్కై మాదిగలకు రేవంత్ అన్యాయం చేస్తుండు. కడియం కులం గురించి విచారణ జరపాలని గతంలో రేవంత్ అన్నాడు. వరంగల్‌లో ఎంతో మంది మాదిగ జాతి నాయకులు ఉండగా, కడియం కావ్యకు టికెట్ ఎందుకు ఇచ్చారు..? తెలంగాణలో ఉండే మాదిగలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీపై నిరసన తెలపాలి. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్షకు పిలుపునిస్తున్నాం. రేవంత్ రెడ్డి రాజకీయ మూల్యం చెల్లించుకొక తప్పదు అని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

# రుణమాఫీపై మారమార్చాడని గ్యారెంటీ ఏంటి?

**ఆగస్టు 15న రుణమాఫీ అన్నారు**

**డేట్ మార్చి జనవరి 26న రుణమాఫీ అంటారు!**

**కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజా మంటలు): ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి మళ్ళీ మాట మార్చి జనవరి 26న రుణమాఫీ చేస్తానని అంటాడని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో కార్నర్ మీటింగ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు చాలా ప్రాముఖ్యత కూడుకున్నది ఆశమాశి ఎన్నికలు కాదన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్లమెంటులో 17 సీట్లతో తెలంగాణ బిల్లు ఎలా పెడతారని ఎద్దేవా చేశారన్నారు.దేశంలోని ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వం సాధించామన్నారు. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా తెలంగాణ ఆంధ్ర ఉమ్మడి రాజధానిగా ఏర్పాటు చేసే ప్రమాదముందన్నారు. గోదావరి జలాలను తెలంగాణ వాటా కోసం ఆనాడు కేంద్రమంత్రితో పోరాటం చేసి సాధించుకుందామని తెలిపారు. నది జలాల వాటాల కోసం కేంద్రంలో కొట్లాడేది టిఆర్ఎస్ పార్టీ ఎంపీలే తప్ప బిజెపి కాంగ్రెస్ పార్టీలు పోరాటం చేయరన్నారు. కరీంనగర్ జిల్లాకు 1000 కోట్లతో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దామన్నారు. కరీంనగర్ నుండి సిద్దిపేట సిరిసిల్ల వేములవాడ హైదరాబాద్ గజ్వేల్ వరంగల్ లాంటి ప్రాంతాలకు ఫోర్ వే లైన్లను తీసుకువచ్చింది టిఆర్ఎస్ పార్టీ కాదా? అని ప్రశ్నించారు.ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసిన రైల్వే శాఖ ఆధ్వర్యంలో చేసే పనిని బిజెపి పార్టీ ఎందుకు చేయలేకపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అందించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ కూడా సాంక్షన్ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆరవాయితీగా రెండేళ్లకు ఒకసారి ముఖ్యమంత్రి మారుతారు అది తప్పకుండా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి మారిన మరుక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి మళ్ళీ మాట మార్చి జనవరి 26న రుణమాఫీ చేస్తానని అంటాడని కీలక వ్యాఖ్యలు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను పార్లమెంటుకు పంపండి రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.

# ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

## - రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్,ఏప్రిల్29 (ప్రజా మంటలు): ఉదయం 9 గంటల నుంచే భానుడు తనఉగ్ర రూపాన్ని చూపుతున్నాడు అని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని కోరారు ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆవసరమైతెనే ఇండ్ల నుంచి బయటకు రావాలని లేక పోతే రావద్దని మంత్రి సూచించారు.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com